# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ మంగళవారం, 07 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్న అమరావతి చట్టబద్ధత బిల్లు



## కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం



- 'ఆంత్రప్రెన్యూర్ ఇండియా ఐడియా అవార్డ్స్-26'కు ఆహ్వానం
- 16న మెగా ఈవెంట్‌కు అతిథిగా హాజరుకావాలని విన్నపం

హైదరాబాద్, ఏప్రిల్ 06: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. ఏప్రిల్ 16న బెంగళూరు వేదికగా అత్యంత ప్రతిష్మాత్మకంగా జరగనున్న 'ఆంత్రప్రెన్యూర్ ఇండియా ఐడియా అవార్డ్స్- 2026'కు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానం అందింది. బీఆర్ఎస్ పాలనలో స్టార్టప్‌లు, పారిశ్రామిక, ఐటీ వృద్ధికి అందించిన సేవలు, తెలంగాణను ఇన్నోవేషన్ హబ్‌గా రూపొందించడంలో చేసిన కృషికి గాను ఈ గుర్తింపు సొంతమైంది. ఈ మేరకు సోమవారం కార్యక్రమ నిర్వాహకులు ఆహ్వాన లేఖ పంపారు. గురువారం బెంగళూరు వైట్‌ఫీల్డ్‌లోని షెరటన్ గ్రాండ్ హోటల్‌లో జరిగే ఈ మెగా ఈవెంట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న 300మందికి పైగా అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లు, అంకుర సంస్థల వ్యవస్థాపకులు, వ్యాపారరంగ నిపుణులు ఒకే వేదికపై ఆసీనులు కానున్నారు. దేశ ఆర్థిక పురోభివృద్ధిలో పాలుపంచుకుంటున్న దార్శనిక నాయకులను ఈ సందర్భంగా సత్కరించనున్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు, ఆర్థికాభివృద్ధి రంగాల్లో కేటీఆర్ చూపిన డైనమిక్ లీడర్‌షిప్‌ను ఈ సందర్భంగా నిర్వాహకులు కొనియాడారు. తెలంగాణ ఐటీ అండ్ ఇండస్ట్రియల్ మినిస్టర్‌గా ఆయన తీసుకొచ్చిన ప్రగతిశీల విధానాలు, స్టార్టప్ ఎకో సిస్టమ్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ దేశవ్యాప్తంగా ఎంతోమంది యువ పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినిచ్చాయని ఇన్విటేషన్ లెటర్‌లో ప్రస్తావించారు. ఈ సదస్సును ఉద్దేశించి ప్రసంగించాలని, ఆయన మాటలు యువ పారిశ్రామికవేత్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు.

## అన్నదాతలకు షాక్..



- ఆ భూములను మళ్లీ 'భరోసా'లో చేర్చడంలేదు

హైదరాబాద్, ఏప్రిల్ 06: అన్నదాతలు అనుమానిం చినట్టుగానే రైతు భరోసా లబ్ధిదారుల సంఖ్యలో కోత కు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమైందని సమాచారం. తొలి నుంచి రైతుభరోసా ఆర్థికభారాన్ని తప్పించు కొనేం దుకు సాకులు వెతుకుతూనే ఉన్న ఈ ప్రభుత్వం.. రాష్ట్రంలోని సుమారు 25 లక్షల నుంచి 30 లక్షల ఎకరాలకు కోత పెట్టేందుకు ఇప్పటికే రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ మేరకు శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సర్వే చేయించిన వ్యవసాయశాఖ కోత పెట్టే విస్తీర్ణాన్ని మిగతా 7లో..

## మహిళలకు తులం బంగారం హామీ..
## మంత్రి శ్రీధర్ బాబు
# కీలక ప్రకటన!

- తాము చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక ప్రతిపక్షాల విమర్శలు
- ప్రజలకు ఇచ్చిన హామీలు 100శాతం నెరవేరుస్తాం
- త్వరలోనే తులం బంగారం హామీ అమలు చేస్తామన్న శ్రీధర్ బాబు
- రేవంత్ రెడ్డికి ఆరు గ్యారెంటీల అమలుపైన సవాల్
- మహిళలకు తులం బంగారం హామీపై ప్రతిపక్షాల టార్గెట్



హైదరాబాద్, ఏప్రిల్ 06: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో కూడిన మేనిఫెస్టోను విడుదల చేసింది. ఆ మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి అంశాలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటి ప్రజలకు అందించే ప్రయత్నం చేస్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ళు, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి పథకాలను అందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన కళ్యాణలక్ష్మితో పాటు, తులం బంగారం హామీ ఇప్పటికీ నెరవేరలేదు. ప్రభుత్వం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ప్రతిసారి, ప్రతిపక్షాలు తులం బంగారం హామీ పైన ప్రభుత్వాన్ని మిగతా 5లో..

## అశ్వారావు పేటలో అకాల వర్షం



- రోడ్లపై కూలిన చెట్లు..
- విరిగిపడిన విద్యుత్ స్తంభాలు
- లేచిపోయిన ఇళ్ల రేకులు..
- నేలరాలిన మామిడికాయలు
- ఆందోళనలో రైతులు
- ఇల్లెందులో రాళ్ల వాన మిగతా 5లో..

## కాంగ్రెస్ అరాచకంపై గర్జించిన గజ్వేల్

- క్యాంప్ ఆఫీస్‌పై దాడికి నిరసనగా పట్టణంలో బంద్ విజయవంతం
- స్వచ్ఛందంగా పాల్గొన్న సబ్బండ వర్ణాలు
- కేసీఆర్ జోలికొస్తే ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ శ్రేణుల తీవ్ర హెచ్చరిక
- కాంగ్రెస్ తీరును ఎండగడుతూ భారీ బైక్ ర్యాలీ
- బంద్ విచ్ఛిన్నానికి కుట్ర.. తిప్పికొట్టిన ప్రజలు మిగతా 7లో..



- బేషరతుగా కేసీఆర్‌కు సీఎం క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్

## బాలికపై గ్యాంగ్ రేప్..13 మందిపై పోక్సో కేసు



- కరీంనగర్ జిల్లాలో దారుణం

## యాదాద్రిలో పేట్రేగిపోతున్న మైనింగ్ మాఫియా





- చల్లూరు గుట్టల్లో యథేచ్ఛగా బాంబుల మోత
- సర్కార్ భూముల్లోనూ మైనింగ్.. ఖజానాకు గండి
- అనుమతులు, తనిఖీల్లేవు.. పట్టించుకునేవారే లేరు!
- రాత్రింబవళ్లు బ్లాస్టింగ్‌లతో కునుకు కరువైన పల్లెలు
- వందల ఇండ్లకు పగుళ్లు.. రోడ్లు, పొలాలు ధ్వంసం
- మొద్దునిద్ర వీడని అధికార యంత్రాంగం

మిగతా 5లో..

## అప్పుల ఊబిలో పౌర సరఫరాల శాఖ..

- ఒక్క ఏడాదే కార్పొరేషన్ అప్పులు రూ 54వేల కోట్లు
- పాత అప్పులు రూ.57వేల కోట్లు



హైదరాబాద్, ఏప్రిల్ 05: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నది. సివిల్ సైప్లెస్ కార్పొరేషన్ ఒక్క ఏడాదిలో రూ.54వేల కోట్ల అప్పులు చేయడం ఆ శాఖ దుర్భర పరిస్థితికి అద్దం పడుతున్నది. ఇది ఎవరో చెప్పిన కాకి లెక్కలు కాదు.. స్వయంగా బడ్జెట్‌లోని 'ప్రభుత్వ పూచీలు, రుణ పరిస్థితి' పట్టికలో రాష్ట్ర సర్కారే వెల్లడించింది. దీని ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ ఏడాది ఫిబ్రవరి 28నాటికి ప్రభుత్వ పూచీకత్తుతో సివిల్ సైప్లెస్ కార్పొరేషన్ రూ.54,491 కోట్ల రుణాలు తెచ్చింది.ఇలా ఒక్క ఏడాదిలో, అది కూడా నెల రోజులు మిగిలి ఉండగానే ఇంత భారీస్థాయిలో అప్పులు చేయడం ఆందోళన కలిగిస్తున్నది. ధాన్యం కొనుగోలుకు, రేషన్ బియ్యం పంపిణీకి ప్రభుత్వం నయాపైసా ఇవ్వకపోవడంతో అప్పులే దిక్కయ్యాయని అధికారులు చెప్తున్నారు. మార్చి 18న మార్క్‌ఫెడ్ సహకారంతో ఎన్‌సీడీసీ నుంచి మరో రూ.22,700 కోట్ల రుణం తీసుకోవడం గమనార్హం. ఇవి కూడా కలిపితే ఒక్క ఏడాదిలోనే రికార్డు స్థాయిలో రూ.76వేల కోట్లకు చేరుతుంది.ప్రభుత్వం వెల్లడించిన ప్రకారం పౌర సరఫరాల శాఖ మెడలో గతంలోనే అప్పుల గుదిబండ ఉన్నది. 2025 మార్చి 1వ తేదీనాటికి ప్రభుత్వ పూచీకత్తుతో రూ.57,188 కోట్ల రుణాలు తీసుకున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ లెక్కన పాతవి, కొత్తవి(ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి) కలిపితే సివిల్ సైప్లెస్ శాఖ అప్పులు రూ.1,11,679 కోట్లకు చేరడం సంచలనంగా మారింది. అయితే మిగతా 7లో..

## పంటలెండుతున్నయ్.. నీళ్లియ్యండి

- ఘనపూర్ ఆయకట్టు ఆగమైతుంది
- సింగూర్ నుంచి నీటిని విడుదల చేయాలి
- సర్కార్‌కు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి డిమాండ్



మిగతా 4లో..

- ప్రజావాణిలో మెదక్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

## జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరే వేళ ఊహించని ట్విస్ట్..!!

### జీవన్ రెడ్డి ప్రతిపాదన.. కేసీఆర్ సానుకూల స్పందన..!

హైదరాబాద్, ఏప్రిల్ 06: జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరుతున్నారా. మరో పార్టీ వైపు చూస్తున్నారు. బీఆర్ఎస్ లో జీవన్ రెడ్డి చేరిక ఖాయమని చెబుతున్న వేళ అనూహ్య ట్విస్ట్ చోటు చేసుకుంటోంది. ఇప్పటి వరకు జీవన్ రెడ్డి చేరే పార్టీ పైన సస్పెన్స్ కొన సాగుతోంది. బీఆర్ఎస్.. బీజేపీ నుంచి జీవన్ రెడ్డికి ఆఫర్లు సిద్ధంగా ఉన్నాయి. తన మద్దతుదారుల తో సమావేశం అయిన జీవన్ రెడ్డి తన ముందు ప్రత్యామ్నాయాల పైన వివరించారు. కార్యకర్తల సూచనతో ఏ పార్టీలో చేరాలో డిసైడ్ అయ్యారు. ఇందుకు ముహూర్తం ఖరారు చేసారు. కాగా, ఇదే సమయంలో కొత్త అంశం తెర మీదకు రావటం తో.. వాట్ నెక్ట్స్ అనే చర్చ మొదలైంది. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చింద న్నారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల



నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో మిగతా 8లో..

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ జారీ

- అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం
- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

మిగతా 5లో..

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి నిరసన సెగ

- రాజన్న సిరిసిల్ల జిల్లా కిష్టారావుపల్లిలో చేదు అనుభవం 5లో..
- పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడిస్తారని నిలదీసిన మహిళలు
- పేదోళ్లకుగాకుండా నచ్చినోళ్లకే ఇండ్లు ఇచ్చారని తీవ్ర మండిపాటు

## సిరిసిల్లలో ఈట్ రైట్ వాకథాన్



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య అవగాహన పై ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో ఈట్ రైట్ వాకథాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ కళాశాలల విద్యార్థులతో కలిసి 'ఈట్ రైట్ వాకథాన్' నిర్వహించారు. పోషకాహారం పై రూపొందించిన పోస్టర్లతో ర్యాలీ తీశారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్‌లు




**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :**
ఆదిలాబాద్ జిల్లా జైనాథ్ మండల కేంద్రంలోని 11వ శతాబ్దానికి చెందిన చారిత్రక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు లు సందర్శించి,ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పోలీసులు అదుపులోకి నిందితుడు కొండపల్లి బుచ్చయ్య



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :** వేములవాడ పట్టణ పరిధిలో 2011 సంవత్సరంలో చోటుచేసుకున్న ఒక హత్య కేసులో ముఖ్య నిందితుడైన కొండపల్లి బుచ్చయ్యను ఈరోజు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కేసు వివరాలలోకి వెళితే, 2011 సంవత్సరంలో వేములవాడలో కొండపల్లి జమునను ఆమె భర్త కొండపల్లి బుచ్చయ్య అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయబడింది. అనంతరం విచారణ పూర్తయ్యి నిందితుడికి శిక్ష విధించబడినప్పటికీ, కొండపల్లి బుచ్చయ్య చాలా సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో గౌరవ న్యాయస్థానం అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా, పోలీసుల ప్రత్యేక చర్యల ఫలితంగా ఈరోజు ఎస్సై శ్రీ రామ్మోహన్ గారు, కానిస్టేబుళ్లు గోపాల్ మరియు ఇమ్రాన్ లు కలిసి ప్రజ్ఞాపూర్ వద్ద నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం అతనిని కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది.ఈ సందర్భంగా సిఐ శ్రీ వీరప్రసాద్ గారు నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్సై , సిబ్బందిని అభినందించారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఇన్‌చార్జ్ ఈవో బాధ్యతలు స్వీకారం



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఈవోఎల్. రమాదేవి13 రోజుల సెలవుపై వెళ్లిన నేపథ్యంలో, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈవో శ్రీ అంజనా రెడ్డిని ఇన్‌చార్జ్ ఈవోగా నియమిస్తూ ఎండో మెంట్స్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌చార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆలయానికి చేరుకున్న అనంతరం, శ్రీ అంజనారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మరియు వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు.తరువాత ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ జి. శ్రావణ్ కుమార్ గారు, శేషవస్త్రం మరియు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఈవో గారి చాంబర్‌లో అంజనా రెడ్డి గారు ఇన్‌చార్జ్ ఈవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు మరియు వేద పండితులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనులు కారణంగా ట్రాఫిక్ మళ్లింపు



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల**
నిజామాబాద్ రోడ్డులో హ్యాంగౌట్ బిర్యానీ హోటల్ సమీపంలోని మంచినీళ్ల బావి వద్ద వంతెన నిర్మాణ పనులు తేదీ 06/04/2026 నుండి ప్రారంభం కానున్నందున, ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు మరియు ప్రజల భద్రత దృష్ట్యా క్రింది మార్గాలలో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయబడుతున్నాయి. ప్రజలందరూ క్రింద పేర్కొన్న మార్గాలను తప్పనిసరిగా అనుసరించగలరు: 1. RTCబస్సులు&భారీ వాహనాలు (జగిత్యాల నుండి నిజామాబాద్): జగిత్యాల→బీట్ బజార్‌చౌరస్తా→ఎల్‌ఎల్ గార్డెన్→ లింగంపేట→ అంతర్గాం గ్రామం → జగిత్యాల--నిజామాబాద్ బైపాస్ → జగిత్యాల--నిజామాబాద్ హైవే 2. మూడు చక్రాల ఉ నాలుగు చక్రాల వాహనాలు (జగిత్యాల నుండి నిజామాబాద్): జగి త్యాల → బీట్ బజార్ చౌరస్తా → ఎల్‌ఎల్ గార్డెన్ → ఇస్లాంపురా రోడ్ → రాజేశునిగుట్ట రోడ్→రాజేశునిగుట్ట ఖమాన్→ జగిత్యాల--నిజామాబాద్ హైవే 3. కరీంనగర్ నుండి నిజామాబాద్ వెళ్లే వాహనాలు:కరీంనగర్ హైవే → నూక్రా ధరోర్ కాలువ → జగిత్యాల--నిజామాబాద్ బైపాస్ రోడ్ (అంతర్గాం & చెల్గల్ గ్రామాల ద్వారా) → జగిత్యాల--నిజామాబాద్ హైవే 4. మంచిర్యాల్, లక్షెట్టిపేట్ ఉ ధర్మపురి నుండి నిజామా బాద్: జగిత్యాల రాజీవ్ చౌరస్తా → జగిత్యాల బైపాస్ రోడ్ → చిన్న కాలువ చౌరస్తా → కరీంనగర్ రోడ్ → ధరోర్ నూక్రా కాలువ → జగిత్యాల--నిజామాబాద్ బైపాస్ రోడ్ (అంతర్గాం ఉ చెల్గల్ గ్రామాల ద్వారా) → జగిత్యాల--నిజామాబాద్ హైవే, 5. పెద్దపల్లి, ధర్మారం ఉ గొల్లపల్లి నుండి నిజామాబాద్: జగిత్యాల బైపాస్ రోడ్ (సర్వాయి పాపన్న విగ్రహం) → చిన్న కాలువ చౌరస్తా → కరీం నగర్ రోడ్ → ధరోర్ నూక్రా కాలువ → జగిత్యాల--నిజామాబాద్ బైపాస్ రోడ్ (అంతర్గాం ఉ చెల్గల్ (గ్రామాల ద్వారా) జగిత్యాల--నిజామాబాద్ హైవే 6. నిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పల్లి ఉ కొరుట్ల నుండి వచ్చే భారీ వాహనాలు :జగిత్యాల--నిజామాబాద్ బైపాస్ రోడ్ (చెల్గల్ ఉ అంతర్గాం గ్రామాల ద్వారా) → నూక్రా ధరోర్ కాలువ → కరీంనగర్ హైవే & జగిత్యాల హైవే (టి-జంక్షన్)- కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ వెళ్లేవారు: కరీంనగర్ హైవే (చీఎ 563) ఉపయోగించాలి.- జగిత్యాల, ధర్మపురి, లక్షెట్టిపేట్, మంచిర్యాల్, పెద్దపల్లి వెళ్లేవారు: జగిత్యాల హైవే (చీఎ 563) ఉపయోగించాలి. 7. గమనిక (RTC బస్సులు మాత్రమే -నిజామాబాద్ నుండి జగిత్యాల):నిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పల్లి, కొరుట్ల, రాయకల్ నుండి జగిత్యాల వచ్చే ఝజ బస్సులు ఈ మార్గాన్ని అనుసరించాలి:జగిత్యాల--నిజామాబాద్ హైవే (చీఎ 63) → స్వప్న ధాబా → జగిత్యాల--నిజామాబాద్ బైపాస్ రోడ్ → అంతర్గాం గ్రామం → లింగంపేట → ఎల్‌ఎల్ గార్డెన్ → బీట్ బజార్ చౌరస్తా → జగిత్యాల, 8. మూడు చక్రాల ఉ నాలుగు చక్రాల వాహనాలు (నిజామాబాద్ నుండి జగిత్యాల): నిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పల్లి, కొరుట్ల, రాయకల్ నుండి వచ్చే 3 ఉ 4 వీలర్ వాహనాలు ఈ మార్గాన్ని అనుసరించాలి:జగిత్యాల--నిజామాబాద్ హైవే (చీఎ 63) → రాజేశుని గుట్ట ఖమాన్ → రాజేశుని గుట్ట రోడ్ → ఇస్లాంపురా రోడ్ → ఎల్‌ఎల్ గార్డెన్ → బీట్ బజార్ చౌరస్తా → జగిత్యాల గమనిక: జగిత్యాల పట్టణంలో పని ఉన్న 3 వీలర్ or 4 వీలర్ వాహనాలు మాత్రమే పై (=శీబ్వ చీశీ. 8) మార్గాన్ని ఉపయోగించాలి. పట్టణంలో పని లేని వాహనాలు జగిత్యాల --నిజామాబాద్ బైపాస్ రోడ్ ద్వారా ప్రయాణించాలి. వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి సూచించిన మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలి.- జాగ్రత్తగా వాహనం నడపండి మరియు ట్రాఫిక్ నియమాలు పాటించండి.-ఇబ్బందులు లేకుండా ముందుగానే ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోండి.

## నారాయణపూర్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ వేడుకలు





**ఎల్లారెడ్డిపేట బలగం టీవీ, ఏప్రిల్ 6**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ నిర్దేశించిన కార్యక్రమమైన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా హర్యానా రాష్ట్రానికి సంబంధించిన హర్యానా భాష, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థినీ విద్యార్థులు హర్యానా వంటకాలను చేసుకొని రావడం హర్యానా జానపద నృత్యాలను ప్రదర్శించడం హర్యానా భాషను విద్యార్థులు మాట్లాడడం హర్యానాకు సంబంధించిన చిత్రలేఖనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకునూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏక్ భారత్ టెస్ట్ భారత్ కార్యక్రమం చాలా మంచిది అని ఇలాంటి కార్యక్రమాల ద్వారా భారతదేశంలోని విభిన్న సంస్కృతులు సాంప్రదాయాలు విద్యార్థులు ఆకలింపు చేసుకొని భావి జీవితంలో భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రదర్శించడానికి అఖండ భారత ప్రతిష్ఠను పెంచడానికి ఉపయోగపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, తిరుపతిరెడ్డి ,రమేష్ రెడ్డి, ప్రశాంత్, బాల్రెడ్డి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ స్థాపన దివస్ వేడుకలు



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల**
ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దివస్ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయం పైన ఘనంగా భారతీయ జనతా పార్టీ పార్టీ జెండాను ఎగురవేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి.ఈ సందర్భంగా ఆయన పార్టీ స్థాపకులకు, మహానేతలకు ఘన నివాళులు అర్పిస్తూ, పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షించారు.భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడినప్పటి నుండి సాధారణ కార్యకర్తల శక్తితో ఎదుగుతూ, దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించింది. ప్రారంభ దశలో కేవలం 2 ఎంపీ స్థానాలతో మాత్రమే ప్రస్థానం ప్రారంభించిన పార్టీ, క్రమంగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ తన బలం పెంచుకుంది.ఆ తర్వాతి దశల్లో అటల్ బిహారీ వాజపేయి గారి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బీజేపీ తన సత్తాను చాటింది. అనంతరం నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశవ్యాప్తంగా అఖండ విజయాలను సాధిస్తూ, పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశ అభివృద్ధికి కొత్త దిశను చూపుతోంది."సబ్కా సాథ్-సబ్కా వికాస్- సబ్కా విశ్వాస్" అనే సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని బీజేపీ ముందుకు సాగుతోంది. చిన్న స్థాయి నుండి ప్రారంభమై ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బీజేపీ ప్రయాణం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు రాష్ట్ర పదాధికారులు వివిధ మండలాల అధ్యక్షులు మరియు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, ఉత్సాహభరితంగా స్థాపన దివస్ వేడుకలను నిర్వహించారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సేవలో ముందుండాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## బిజెపి ప్రయాణం స్ఫూర్తిదాయకం..



- సిరిసిల్లలో ఘనంగా బీజేపీ పార్టీ 47వ స్థాపన దినోత్సవ వేడుకలు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:**
కేవలం రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం, నేడు అఖండ మెజారిటీతో దేశాన్ని నడిపించే స్థాయికి చేరడం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకం అని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ 47వ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను రెడ్డబోయిన గోపి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు ఎందరో మహానుభావుల త్యాగాలు, లక్షలాది మంది కార్యకర్తల నిరంతర శ్రమ వల్లే బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని అన్నారు.అటల్‌బిహారీ వాజపేయి మార్గదర్శకత్వంలో పునాదులు పడగా, నేడు నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అగ్రపథాన దూసుకుపోతోందని అన్నారు. "సబ్కా సాథ్-సబ్కా వికాస్-సబ్కావిశ్వాస్"అనే సిద్ధాంతంతో కులమతాలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు . ఇక్కడ ,రాష్ట్ర స్థాయి పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు, కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరిసిల్ల కోఆప్షన్ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసిన గులాబీ అభ్యర్థులు..



**బలగం టీవీ, రాజన్నసిరిసిల్ల:**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికల కోలాహలం మొదలైంది. సోమవారం బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన నలుగురు అభ్యర్థులు సయ్యద్ తస్లీం,నంది శంకర్,సయ్యద్ సోహెల్, కొండ అనూష శ్రీనివాస్ లు మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఈట్ రైట్ వాకథాన్






**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -06**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య అవగాహన పై ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో ఈట్ రైట్ వాకథాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ కళాశాలల విద్యార్థులతో కలిసి 'ఈట్ రైట్ వాకథాన్' నిర్వహించారు. పోషకాహారం పై రూపొందించిన పోస్టర్లతో ర్యాలీ తీశారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో జరిగిన "శ్రీ రామలింగేశ్వర స్వామి పునః ప్రతిష్ఠ శ్రీ సీతారాముల నూతన విగ్రహా ప్రతిష్ఠ మరియు కళ్యాణ మహోత్సవం"లో న్యాఫ్స్కాబ్ చైర్మెన్ కొండూరు రవీందర్ రావు గారితో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గారుఉ చిలుక అంజి బాబు, విజేందర్ రెడ్డి,నాగరాజు యాదవ్, జవహర్ రెడ్డి, ఐత వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -06**

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు పూర్తి సహకారాలు అందిస్తాం

- పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి గారిని రాజన్న సిరిసిల్ల జిల్లా పి ఆర్ టి యు టీఎస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి గారు మాట్లాడుతూ సమాజానికి రాబోయే కాలానికి ఉత్తమమైన పౌరులను అందించే ఆదర్శప్రాయమైన సమాజ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర వహించడంలో టీచర్ల పాత్ర చాలా గొప్పది అలాంటి టీచర్లు పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ పక్షాన ఈరోజు మమ్మల్ని సన్మానించడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా మేం భావిస్తున్నామని అన్నారు. మున్సిపల్ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలోనూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క చేరికలు సందర్భంగా చేపట్టే వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ విద్యా విధానం పటిష్ట పరచడానికి మా వంతు సహకారం అందిస్తూ విద్యాభివృద్ధికి ముందుండి పనిచేస్తామని ఈ సందర్భంగా అన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని గౌరవ మున్సిపల్ చైర్మన్ జిందం కళా-చక్రపాణిగారిని పిఆర్‌టియుటి ఎస్ జిల్లా శాఖ పక్షాన కోరడం జరిగింది. రానున్న రోజుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా పాఠశాలలకు మరింత సహకారం అందించాలని అలాగే ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు పిఆర్‌టి యుకు చెందిన సీనియర్ నాయకులు దుబ్బాక ప్రభాకర్ గారు, గుర్రం మల్లారెడ్డి,తిరుపతి రెడ్డి,జక్కని నవీన్ , గడ్డం శంకర్,యేముల ప్రతాప్, భగవాన్, జయరామ్, షఫీ, చంద్ర శేఖర్, సాంబారెడ్డి,కూతూరి కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ వెంగళ మహేష్ ,సత్యనారాయణ ఆనంద్ పూర్ణచందర్, చిన్న భూమయ్య మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## మధ్యవర్తుల ప్రమేయం లేకుండా 'మన ఇసుక వాహనం' ద్వారా సేవలు

- ఆన్‌లైన్‌లోనే ఇసుక బుకింగ్..
- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :** నిర్మాణదారులు తమకు కావాల్సిన ఇసుకను ఇకపై నేరుగా ఆన్‌లైన్ ద్వారానే బుక్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం కో ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ రూపొందించిన 'మన ఇసుక వాహనం' అప్లికేషన్ మరియు వెబ్‌సైట్ ద్వారా ఈ ప్రక్రియ అత్య ంత సులభంగా మారుతుందని పేర్కొన్నారు.ఇసుక తరలింపులో గతం లో ఉన్న నేరుగా కూపన్లు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని, జిల్లా కమిటీ ఆమోదించిన రీచ్‌ల నుంచే ఇసుకను తరలించాల్సి ఉంటుందని, ఆన్‌లైన్ విధానం ద్వారా ఇసుక కేటాయింపు, రవాణాలో పూర్తి పారదర్శకత ఉంటుందని తెలిపారు. దీనివల్ల అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటమే కాకుండా, మధ్యవర్తుల బెడద తప్పుతుందని అన్నారు. ఇసుక బుకింగ్ సమయంలోఇందిరమ్మ ఇళ్లు కి సంబంధిత అధికారి జారీ చేసిన ధ్రువీకరణ పత్రం,సాధారణ గృహ నిర్మాణకై పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత అధికారి జారీ చేసిన అనుమతి పత్రం,ప్రభుత్వ పనులకై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుం దని,అప్‌లోడ్ చేసే డాక్యుమెంట్లు 200 కెబి లోపు సైజులో, పిడిఎఫ్ లేదా జేపీజీ ఫార్మా ట్ లో ఉండాలని అన్నారు.వినియోగదారులకు ఏవైనా సందేహాలున్నా లేదా సమాచారం కావాలన్నా ఫోన్ నంబర్లు: 040-23120421 / 8333923732, ఇమెయిల్: helpdesk.tsmiv@ cgg.gov.in లను సంప్రదించవచ్చని తెలిపారు:నిర్మాణదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుకను పొందాలని కోరారు.

## నేతన్నల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం..

- సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడెపు భాస్కర్




**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :** సెస్ పరిధిలోని సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, ప్రభుత్వం పరిశ్రమకు అండగా నిలిచిందని సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు భాస్కర్ అన్నారు. సోమవారంసిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి వస్త్ర పరిశ్రమ అనుబంధ రంగాల నిర్వాహకులతో జరిపిన సమావేశం సానుకూలంగా జరిగిందని అన్నారు. ముఖ్యంగా బ్యాక్ బిల్లు పేరుతో వస్తున్న అదనపు భారానికి పరిష్కారం లభించిందన్నారు. గతంలో మూడో కేటగిరీలోకి మార్చిన విద్యుత్ మీటర్లను, తిరిగి నాలుగో కేటగిరీలోకి మార్చడం వల్ల వస్త్ర పరిశ్రమకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుతుందని, ఇది పరిశ్రమకు ప్రభుత్వం అందించిన గొప్ప చేయూత అని అన్నారు.సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, నేతలు సంగీతం శ్రీనివాస్, వెలుముల స్వరూప, చొప్పదండి ప్రకాష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం మరియు ఎన్పీడీసీఎల్ అధికారులు తీసుకున్న ఈ సానుకూల నిర్ణయానికి మద్దతుగా, మంగళవారం సిరిసిల్లలోని నేతన్న విగ్రహం వద్ద కృతజ్ఞతగా పాలభిషేకం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పాలిస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంకారపు రవి, సభ్యులు కళ్యాణపు సుభాష్, దూడం శంకర్, గోవింద్ రవి, మండల సత్యం, బొద్దుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు వేధింపులపై నిర్భయంగా సంప్రదించండి








- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.
- మహిళలను వేధిస్తున్న పోకిరీలపై మార్చ్ నెలలో 03 కేసులు ,04 పెట్టి కేసులు నమోదు.
- విద్యాసంస్థల్లో ఇవ్‌టీజింగ్,పోక్సో,ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాలు.



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :** మహిళల,విద్యార్థినుల భద్రతను కాపాడేందుకు జిల్లాలో షీ టీమ్ బృందం నిరంతరం చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని మహిళలకు, విద్యార్థినులకు సూచించారు.మార్చ్ నెలలో షీ టీమ్‌కు అందిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటూ 03 ఖీ×=లు,04 పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.మహిళలను,విద్యార్థినులను వేధిస్తున్న వ్యక్తులను గుర్తించి,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. మహిళలు, విద్యార్థినులు ఎక్కడైనా వేధింపులకు గురైనప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్లు,బస్టాండ్ లు ,విద్యాసంస్థలు,ఉద్యోగ ప్రదేశాల్లో ఎవరైనా అవహేళనగా మాట్లాడినా, వెంబడించినా వెంటనే షీ టీమ్‌కు నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేయాలని,ప్రతి ఫిర్యాదు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.షీ టీమ్ బృందం జిల్లాలో ఉన్న విద్యాసంస్థలు , ప్రజా ప్రదేశాల్లో ర్యాగింగ్, ఇవ్‌టీజింగ్,పోక్సో, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారని,ముఖ్యంగా విద్యార్థి నిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,మీ వ్యక్తిగత సమా చారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం ఉండాలని సూచించారు.

# యువతలో స్ఫూర్తి నింపేందుకే 'కేసీఆర్ కప్'..




- క్రీడా ప్రాంగణాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది..
- బిఆర్ఎస్ నాయకులు వినోద్ కుమార్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** స్థానిక యువతను క్రీడల వైపు మళ్లించి, వారిలో క్రమశిక్షణ, ఐకమత్యం మరియు క్రీడాస్ఫూర్తిని నింపేందుకు 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్ ఒక అద్భుత వేదికగా నిలుస్తుందని తెలంగాణ ప్రణాళికా బోర్డు మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమా ర్ అన్నారు. సోమవారం సిరిసిల్లలోని బిఆర్ ఎస్ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లోగోను జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి వినోద్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 10 నుండి 25 వరకు జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, 12 మండలాల పరిధిలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో మంది యువ ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని, ఇది జిల్లాలో క్రీడాభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందని అన్నారు . యువత వ్యసనాలకు బానిస కాకుండా, క్రీడల్లో రాణించాలనేదే తమ సంకల్పమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యువత సంక్షేమం కోసం ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను కేసీఆర్ ఏర్పాటు చేశారని అన్నారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి నిర్వహణను పూర్తిగా విస్మరించిందని , ప్రస్తుతం ఆ క్రీడా ప్రాంగణాలు మురుగునీటికి, చెట్ల పొదలకు నిలయంగా మారడం శోచనీయమన్నారు.కేసీఆర్ గారు గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన ప్రాంగణాలను నిర్వీర్యం చేయడం సరికాదని,సీఎం రేవంత్ రెడ్డికి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే చిత్తశుద్ధి ఉంటే, వెంటనే తెలంగాణ క్రీడా ప్రాంగణాలన్నింటినీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ జిందం చక్రపాణి , మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ , కౌన్సిలర్ సభ్యులు, సెస్ డైరెక్టర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# అట్టహాసంగా శ్రీ రామలింగేశ్వర స్వామి పునర్ ప్రతిష్ఠా మహోత్సవం..



- భక్తి పారవశ్యంలో గజసింగవరం..ప్రతిష్ఠాపన వేడుకలకు పోటెత్తిన భక్తజనం

**బలగం టీవీ, గంభీరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి పునర్ ప్రతిష్ఠాపన మరియు వివిధ దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడంతో గ్రామం ఆధ్యాత్మిక భావంలో మునిగిపోయింది. పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణల నడుమ అర్చకులు విగ్రహాలను ప్రతిష్ఠించి ఆలయానికి మరింత వైభవాన్ని తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సోమవారం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి పాల్గొనగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణం సంప్రదాయబద్ధంగా జరగడంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ విమల శంకర్ రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగన్న, నాయకులు చీటీనరసింహారావు, ఏనుగుమనోహర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ లక్ష్యం

- ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ వి.మోహన్‌రావు



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :** నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో లో-వోల్టేజ్ సమస్యలు పూర్తిగా తొలగిపోయి.వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించడమే మా ప్రాధాన్యత అని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ వి.మోహన్‌రావు అన్నారు.సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల మండలంలోని సుభాష్ నగర్, వేములవాడ, చందుర్తి మండలం లోని లింగం పేట , ఏనుగల్లు లో కొత్త సబ్‌స్టేషన్ స్థలాలను ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) వి.మోహన్ రావు, .సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) బి .బిక్షపతి, డివిజనల్ ఇంజనీర్ సిరిసిల్లఅంజయ్యతో కలిసి సందర్శించి, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అనుకూలత, భూసౌకర్యాలు, సాంకేతిక అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ, సిరిసిల్ల ప్రాంతం పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా వేగంగా అభివృద్ధి చెందు తోందని, దీనివల్ల విద్యుత్ లోడ్ గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. విద్యుత్ వ్యవస్థ బలోపేతంతో అటు నేతన్నలకు, ఇటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

## అగ్రహారం అభివృద్ధిలో ముందడుగు

- గ్రామ అభివృద్ధికి మరో ఐదు లక్షలు బోరు మోటర్ మంజూరు
- ఐదు సంవత్సరాలలో ఆగ్ర బాగా నా నిలుపుతాం



**ఎల్లారెడ్డిపేట బలగం టీవీ ఏప్రిల్ 6 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని చేపడుతుందని ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఏఎంసీ చైర్మన్ షేక్ సభేర బేగం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దోమ్మాటి నర్సయ్య గ్రామ సర్పంచ్ మామిళ్ళ కిషన్ టెంకాయలు కొట్టి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మరోఐదు లక్షలు బోరు మోటర్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు, అగ్రహారం గ్రామాన్ని ఐదు సంవత్సరాల్లో సర్పంచ్ కిషన్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధిలో ఆగ్రాబాగానా నిలబెడతామన్నారు. అగ్రహారం గ్రామాన్ని సందర్శించడానికి వచ్చిన సందర్భంగాగ్రామస్తులు సర్పంచ్ కిషన్ 24 గంటల విద్యుత్తు సరఫరా గురించి అడిగినారని ఎన్పీడీసీఎల్ అధికారులతో మాట్లాడి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి, పొన్నాల తిరుపతిరెడ్డి, మండే శ్రీనివాస్ యాదవ్ , సర్పంచ్ బాపురెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి వంగ గిరిధర్ రెడ్డి, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, మూర్తి వెంకటేష్, వంగ శ్రీకాంత్ రెడ్డి, కోనేటి పోచయ్య, వార్డ్ మెంబర్లు రేణుక, కవిత, రేఖ, కనకయ్య, ఎల్లం, నరేష్, లక్ష్మణ్, గ్రామస్తులు దేవయ్య, వెంకటేష్, ఎల్లం, పరశురాములు, మహేష్ పాల్గొన్నారు.



ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి గారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ప్రెసిడెంట్ రాజకుమార్ గారు, ప్రధాన కార్యదర్శి మాదాసు దేవరాజు గారు, ఉపాధ్యక్షులు సలీం పాషా గారు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.
బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల



ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం లో 1979సంవత్సరం హడ్ కో స్కీమ్ ద్వారా. శాంతినగర్ లో నిర్మించిన గృహలకు బదులుగా నిర్మాణంచేసిన( 202) డబుల్ బెడ్ రూమ్ లు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన లబ్ధిదారులకే తిరిగి కేటాయించాలని కలెక్టర్ గారికి అంబెద్కర్ నగర్ లబ్ధిదారులు వినతి పత్రం సమర్పించారు.
బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

- అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం
- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక గారు ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె కోరారు.

## గవర్నర్‌ను కలిసిన ఉన్నత విద్యా మండలి చైర్మన్, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్







**బలగంటీవీ, హైదరాబాద్, ఏప్రిల్ 6,** తెలంగాణ ఉన్నత విద్యా మండలి (టీఎస్సీహెచ్ఈ) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి ఇతర అధికారులతో కలిసి సోమవారం లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి, విద్యా సంస్థల బలోపేతం, అకాడమిక్ సంస్కరణలకు సంబంధించిన అంశాలను గవర్నర్‌కు వివరించారు.రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.సమాచార హక్కు చట్టం అమలు, పారదర్శకత బలోపేతం, సమాచార కమిషన్ కార్యకలాపాలపై గవర్నర్‌తో చర్చించారు.ఈ సందర్భంగా గవర్నర్ ప్రజలకు సమర్థవంతమైన సేవలందించడంలో సంస్థాగత వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# కేసిఆర్ క్రీడా స్ఫూర్తిని సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలి

- ఈనెల 10 నుంచి 25 వరకు కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు
- ప్రతి గ్రామంలోని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురండి
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎం.పీ. బోయిన్పల్లి వినోద్ కుమార్



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఖజ= కప్ క్రికెట్ టోర్నమెంట్స్ జరగనున్నాయని, ఈ క్రికెట్ టోర్నమెంట్ ను దిగ్విజయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ క్రీడాకారులకు, యువతకు, ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో వినోద్ కుమార్ కెసిఆర్ కప్ క్రికెట్ పోటీల పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, 12 మండలాల నుంచి 157 జట్లు 175 మ్యాచ్ లను ఆడుతాయని, ఇందులో 2512 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని 12 వేల గ్రామాల్లో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారని, యువకులు ప్రతినిత్యం ఆట పోటీల్లో భాగం పంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు కృషి చేశారని వినోద్ కుమార్ పేర్కొన్నారు. అయితే గత రెండున్నర సంవత్సరాల నుంచి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు మురికి కూపాలుగా మారి పిచ్చి మొక్కలతో నిండిపోయాయని వినోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకొని రావాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన క్రీడా స్ఫూర్తిని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కొనసాగించాలని వినోద్ కుమార్ సూచించారు.

# రేవంత్ రెడ్డికి శ్రీలంక,బంగ్లాదేశ్ నాయకుల గతి పడుతుంది

- రేవంత్ రెడ్డి ఎలాగూ డిగ్రీ కాలేజీ పోలేదు,మా పిల్లలు కూడా పోవద్దా?
- అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం,తెలంగాణను కాపాడుకుందాం
- తెలంగాణలో జెన్ జీ బిఆర్ఎస్ వైపే ఉంది.







**బలగంటీవీ, హైదరాబాద్, ఏప్రిల్ 6,**
బంగ్లాదేశ్,శ్రీలంక దేశాల్లో అక్కడి అధ్యక్షులకు ఏర్పడిన పరిస్థితే తెలంగాణలో రేవంత్ రెడ్డికి ఏర్పడుతుందని,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దోపిడీని యువత గమనిస్తుందని బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ రోజు తెలంగాణ భవన్ లో కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువతను కల్వకుర్తి మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్ తో కలిసి కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రోజు తెలంగాణ భవన్ నేడు జెన్ జీ తో నిండిపో యిందన్నారు.జెన్ జీ కేవలం యువత మాత్రమే కాదు,అదొక విస్ఫోటక శక్తి అంటూ,రేపు తెలంగాణను దోపిడీ నుండి రక్షించే శక్తి అని పేర్కొన్నారు.జెన్ జి ఉద్యమాల వల్ల బంగ్లాదేశ్ లో షేక్ హసీనా భారతదేశానికి పారిపోయి వచ్చిందని,నేపాల్ ప్రధాని కేవలం రెండు రోజుల్లోనే రాజీనామా చేయాల్సి వచ్చిందని, శ్రీలంక అధ్యక్షుడు ఆ దేశం వదిలి పారిపోయాడని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితి తెలంగాణలో కూడా ఏర్పడవచ్చని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.జెన్ జీ అంటే 14 నుండి 30 ఏళ్ల వయస్సు లోపు పిల్లలేనని, జెన్ జీ పుట్టుకే మొబైల్ ఫోన్లు 25 మెగా పిక్సెల్ కెమెరాలతో పుట్టార న్నారు.అయితే కొంత మంది యువత గంజాయి,డ్రగ్స్,బెట్టింగ్ యాప్ లతో జీవితాలను నాశనం చేసుకుంటుంటే కొంత మంది యువత మాత్రం రాష్ట్ర భవిష్యత్ కాపాడేందుకు,కాంగ్రెస్ పార్టీ దోపిడీని ప్రశ్నించేందుకు కేసి ఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ బిఆర్ఎస్ లో చేరారన్నారు.ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో మం త్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు,మల్లు భట్టి విక్రమార్క కలిసి, 52 ఎకరాల్లో పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే, 4 వేల మంది పోలీసుల బందోబస్తుతో, 600 ఇళ్లను రాత్రికి రాత్రే కూల్చితే, సలోమీ అనే ఒక అమ్మాయి తన పరీక్షలను వదిలేసి బుల్డోజర్లను అడ్డుకున్నదని గుర్తు చేశారు. ఈ రోజు యువత అంతా సలోమిని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం కోసం వేణుగోపాల్ రెడ్డి,ఇషాంత్ రెడ్డి ,సిరిపురం యాదయ్య ఆత్మహత్య చేసుకున్నారని,వారి శవాలు మోసానన్నారు.ఇషాంత్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకులను నిజామాబాద్ ఎన్నికల్లో ఓడిస్తే పెద్దమ్మతల్లికి బలిస్తాను అని మొక్కుకొని,ఇచ్చిన మాట ప్రకారం ఠాగూర్ ఆడిటోరియం ముందు తనువు చాలించారని పేర్కొన్నారు.కల్వకుర్తి పక్కనే ఉండే నాదర్ గుల్ లో 374 ఎకరాల ప్రభుత్వ భూమిని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మెఘా కృష్ణా రెడ్డి లు కలిసి పేద రైతులను ప్రైవేట్ బౌనాసర్లతో దాడులు చేసి, 7 వేల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నారని, ఈ దోపిడీని జెన్ జీ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మూసీ సుందరీకరణ పేరుతో 1.5 లక్షల కోట్ల దోపిడికి కుట్ర చేస్తున్నారని,మూసీని ఆను కొని ఉన్న విలువైన భూమిని అక్రమంగా సేకరించి, అదానీ,అంబానీలతో పెద్ద పెద్ద భవంతులు కట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని, ఈ దోపిడీని కూడా జెన్ జీ అడ్డుకోవాలన్నారు. ప్రైవేట్ డిగ్రీ,ఇంజనీరింగ్ కాలేజీలకు విద్యార్థుల నుండి ఫీజు వసూలు చేసుకోవాలని హై కోర్టు తీర్పు చెప్తే,రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు.రేవంత్ రెడ్డి నువ్వు ఎలాగూ డిగ్రీ కాలేజీకి పోలేదు, మా బిడ్డలు కూడా పోవద్దా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా బరోడా సంస్థాన మహారాజు ఆర్థిక సహాయంతోనే ఉన్నత విద్యను పూర్తి చేశారన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకం ద్వారా ఎందరో పేద విద్యార్థులు చదువుకున్నారని, ఆ పథకం లక్ష్యం బాగుందని కేసిఆర్ కూడా పథకాన్ని అద్భుతంగా కొనసాగించారని తెలిపారు. అయితే రేవంత్ రెడ్డి మాత్రం ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని స్పష్టం చేశారు. ఫీడు రియంబర్స్ మెంట్ 10 వేల కోట్లు ఇవ్వకుండా,పేద విద్యార్థుల భవిష్యత్ ను పట్టించుకోకుండా, ఇబ్రహీం పట్నంలో ఎవిఎన్ రెడ్డికి సంబంధించిన లేక్ ఫీల్డ్ ఇంటర్నేషన్ స్కూల్ ఓపెనింగ్ కు వెళ్లి రిబ్బన్ కట్ చేశారని విమర్శించారు. ఆ పాఠశాలలో 5 లక్షల ఫీజు ఉంటది,ఆ ఫీజులు మీ మనుమడు, మనవరాళ్లు కడుతరు... మా పిల్లలు కడుతరా? అంటూ ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పిల్లలకు సన్నబియ్యం,చికెన్ మటన్,కోడిగుడ్లు ఇస్తే, ఈరోజు రేవంత్ రెడ్డి విషాహారం పెట్టి 128 మంది విద్యార్థులను చంపారన్నారు.తెలంగాణలో రేవంత్ రెడ్డి బ్రదర్స్,మంత్రి పొంగులేటి చేసే వేల కోట్ల రూపాయల దోపిడీతో,విద్యార్థులకు ఎన్నో కాలేజీలు పెట్టొచ్చన్నారు. కేసిఆర్ 8 వేల కోట్లతో చిన్న వయస్సులో పెళ్లిల్లు చేసుకోవద్దని డిగ్రీ కాలేజీలు పెట్టారని గుర్తు చేశారు.కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రంవిద్యార్థుల జీవితాలు పట్టించుకోకుండా, ఫుట్ బాల్ ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆకునూరి మురళి గారు విద్యా కమీషన్ పేరుతో ఫీజు రియంబర్స్ మెంట్, గురుకులాలు వద్దంటున్నారని, రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారన్నారు. వారికి పేద విద్యార్థులు చదవడం ఇష్టం లేదన్నారు.ఆకునూరి మురళీ ప్రైవేట్ విద్యాసంస్థలు వద్దంటుంటే,రేవంత్ రెడ్డి వెళ్లి ప్రైవేట్ స్కూల్ రిబ్బన్ కట్ చేస్తున్నారన్నారు.కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 20 వేల మందిని కాంట్రాక్టర్లుగా తయారు చేసి బెంజ్ కార్లలో తిప్పాలని చూస్తే,. రేవంత్ రెడ్డి 20 వేల మంది నోట్లో మన్ను కొట్టారన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టుల టెండర్లలో రిజర్వేషన్లు రద్దు చేశారని మండిపడ్డారు.అందుకే ఈ దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జెన్ జీ గద్దె దించాల న్నారు. అందుకోసం జన్ జీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించాల న్నా రు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మాజీ శాసన సభ్యులు మెతుకు ఆనంద్, మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,మాజీ ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ స్పోర్ట్స్ చైర్మెఎన్ వెంకటేశ్వర రెడ్డి, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ గుప్త,బి ఆర్ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు విద్యార్థి నాయకులు మీసాల వీక్షిత్,బాలు నాయక్ తది తరులు వందలాది మంది విద్యార్థుల సమక్షంలో పార్టీలో చేరారు.

# తీవ్రగాయాలై వీరి రక్తం నేలపై పడితే, వారి దుస్తులతోనే శుభ్రం చేయించారు!



**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల** తండ్రి కొడుకులను లాకప్‌లో చంపిన కేసులో అసలేం జరిగింది.2020 జూన్ 19న జయరాజ్ తన కుమారుడి మొబైల్ షాప్‌లో ఉన్నప్పుడు, కోవిడ్ -19 కర్ఫ్యూ వేళలు దాటినా కూడా షాప్ తెరిచి ఉంచారనే ఆరోపణలతో వీరిద్దరిని పోలీస్ స్టేషన్ తీసుకెళ్లిన పోలీసులు.అయితే బెనిక్స్ తన తండ్రిని విడుదల చేయా లని కోరినప్పుడు నిందితులైన పోలీసులు బెనిక్స్ కళ్ల ముందే జయరాజ్‌ను తిట్టగా.. బెనిక్స్, పోలీసులకు మధ్య చోటు వాగ్వా దం జరిగింది. ఈ ఘటన తర్వాత తండ్రీ కొడుకుల్ని పోలీసులు రాత్రంతా స్టేషన్లో ఉంచి తీవ్రంగా చిత్రహింసలకు పోలీసులు గురిచేశారు.పోలీస్ స్టేషన్లో వీరిద్దరికి తీవ్రగాయాలై, వీరి రక్తం నేలపై పడితే, వారి దుస్తులతోనే శుభ్రం చేసుకోవాలని పోలీసు లు ఆదేశించినట్లు విచారణలో తేలింది.ఆ తర్వాత సాతన్ కుళం జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ వారికి జ్యూడీషియల్ కస్టడీకి అప్పగించగా.. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోకుండానే, సరైన వైద్య చికత్స అందించకుండానే మరుసటి రోజు వారిని కోవిల్ పట్టి సబ్ జైలులో పోలీసులు బంధించారు. వీరి పరిస్తితి విషమించి 2020 జూన్ 22న కోవిల్ పట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో బెనిక్స్ మరణించగా, ఒక రోజు తర్వాత జయరాజ్ కన్నుమూ శాడు. వీరిద్దరి మరణాలపై కోవిల్ పట్టి తూర్పు పోలీస్ స్టేషన్లో 2 ఎఫ్ఐఆర్లు నమోదైంది.. ఈ కేసును మొదట సీబీసీఐడీ విచారించగా, ఆ తర్వాత కేసును సీబీఐ దర్యాప్తు చేసింది. నిందితుల్లో ఒకరైన ఎస్ఎస్ఐ పాల్దురై ఆగస్టు 2020లో కోవిడ్-19 కారణంగా మరణించగా.. మిగిలిన 9 మంది పోలీసులపై సీబీఐ సెప్టెంబర్ 25, 2020న ఛార్జిషీట్ దాఖలు చేయడంతో.. మార్చి 10, 2021న మదురైలోని 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో కేసు విచారణకు వచ్చింది.మృతులు దుకాణాన్ని అనుమతించదగిన సమయానికి మించి తెరిచి ఉంచలేదని, వారిపై తప్పుడు కేసు బనాయించారని రెండు ఛార్జ్ షీట్ల లోను తేలడంతో.. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన మహిళా హెడ్ కానిస్టేబుల్ వాంగ్మూలం ప్రకారం, వీరిద్దరిని రాత్రంతా చిత్రహింసలు పెట్టినట్లు తేల్చిన కోర్టు .పోస్టుమార్టం నివేదికలో బెనిక్స్ శరీరంపై 13 గాయాలు, జయరాజ్ శరీరంపై 17 గాయాలు ఉన్నట్లు.. వీటి వల్లే ఇద్దరు మరణించినట్లు వెల్లడైంది. నాలుగేళ్లకు పైగా సాగిన సుదీర్ఘ విచారణ అనంతరం, మార్చి 23న తొమ్మిది మంది దోషులుగా కోర్టు తేల్చింది.రాత్రంతా ఇద్ద రిపై దారుణంగా దాడి చేయడం వల్లే దోషులు మరణించినట్లు గ్రహించి.. ఇరు పక్షాల వాదనలు విని నిందితులకు మరణశిక్ష కోర్టు విధించింది.దోషులుగా తేలిన ఆ తొమ్మిది మందిలో అప్పటి ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీధర్, సబ్-ఇన్స్పెక్టర్లు పి. రఘు గణేష్ మరియు కె. బాలకృష్ణన్, హెడ్ కానిస్టేబుళ్లు ఎస్. మురుగన్ మరియు ఎ. సమిదురై, అలాగే కానిస్టేబుళ్లు ఎం. ముత్తురాజా, ఎస్. వెయిల్ ముత్తు, ఎస్. చెల్లదురై, ఎక్స్. థామస్ ఫ్రాన్సిస్ ఉన్నారు

# బాలికపై గ్యాంగ్ రేప్..13 మందిపై పోక్సో కేసు



● కరీంనగర్ జిల్లాలో దారుణం

జమ్మికుంట, ఏప్రిల్ 6: కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో దారుణం జరిగింది. ఎనిమిదో తరగతి చదువుతున్న బాలికపై ఎనిమిది నెలలుగా లైంగిక దాడి జరుగుతున్నట్టు తెలిసింది. బాలిక తల్లి ఫిర్యాదుతో 13 మందిపై పోక్సో కేసు నమోదైంది. జమ్మికుంటకు చెంది న ఓ మహిళ భర్త చనిపోగా కొడుకు, కూతురితో కలిసి స్థానికంగానే నివాసం ఉంటున్నది. కూతురు 8వ తరగతి చదువుతున్నది. ఆ బాలిక గతంలో వేరే ప్రైవే ట్ పాఠశాలలో చదువగా, ఈ ఏడాది మరో స్కూల్‌లో చేరింది. ఈ క్రమంలో పాత, ప్రస్తుత పాఠశాలలకు చెందిన కొందరు ఉపాధ్యాయులు, సిబ్బందితోపాటు బాలిక దూరపు బంధువులు లైంగికదాడి చేస్తున్నారు. ఈ విషయం ఎవరికీ చెప్పొద్దని బెదిరించారు. కొద్దిరోజులుగా బాలిక ప్రవర్తనలో మార్పు రావడంతో తల్లి ఆరా తీసింది. ఈ విషయమై బాలిక, ఆమె తల్లి జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. దీంతో 13 మందిపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## లైంగికదాడి కేసులో 20 ఏండ్ల జైలు



వరంగల్ లీగల్, ఏప్రిల్ 6 : బాలికను ప్రేమ పేరుతో లొంగదీసుకొని లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి శిక్ష ఖరారు చేస్తూ హనుమకొండ పోక్సో చట్టం ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సో మవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..కాజీపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన రఫీక్ అలియాస్ ఆకాశ్ ప్రేమ పేరుతో లొంగదీసుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక కనిపించడం లేదని తండ్రి 25 అక్టోబర్ 2020న ఫిర్యాదు చేయగా మ డికొండ పోలీసులు విచారిస్తున్న క్రమం లో నిందితుడు ఆమెను 27 అక్టోబర్ 2020న గ్రామంలో వదిలి పారిపోయా డు. అప్పటి కాజీపేట ఏసీపీ రవీంద్రకుమార్ నిందితుడిపై లైంగికదాడి, పోక్సో చట్టం కింద కేసు న మోదు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో 20 ఏండ్ల కఠిన కా రాగార శిక్షతోపాటు రూ.14 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చె ప్పారు. బాధితురాలికి రూ.2 లక్షల హా రం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

## రేపు తిప్పాపురం గోశాలలో స్వామివారి కోడెల పంపిణీ

**ఏర్పాట్లను పరిశీలించిన ఇన్చార్జి ఈవో**



బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని తిప్పాపురం గోశాలలో రేపు మంగళవారం (07-05-2026) స్వామివారికి భక్తులు సమర్పించిన కోడెలను రైతులకు పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆలయ ఇన్చార్జి ఈవో శ్రీ అంజనా రెడ్డి గారు పరిశీలించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ గారి పర్యవేక్షణలో జరగనున్నందున, పెద్ద సంఖ్యలో రైతులు మరియు భక్తులు గోశాలకు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. స్వామివారి కోడెలను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు వాటిని సక్రమంగా అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఈవో అంజనా రెడ్డి గారు గోశాలలో ఉన్న కోడెల ఆరోగ్య పరిస్థితి, సంరక్షణ విధానం తదితర విషయాలను వెటర్నరీ డాక్టర్ మరియు అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కోడెల ఆరోగ్యం బాగుండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రైతులు మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో ఆలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

● సౌకర్యాలపై ఇన్చార్జ్ ఈవో పర్యవేక్షణ

బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ ఇన్చార్జ్ ఈవో శ్రీ అంజనా రెడ్డి గారు స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న లడ్డు తయారీ విభాగం, లడ్డు కౌంటర్, పులిహోర ప్రసాదం నాణ్యత, అలాగే అన్నదాన సత్రంలో భక్తులకు అందిస్తున్న వన్‌డే భోజన సదుపాయంను పరిశీలించారు. అంతేకాకుండా నిత్య కళ్యాణం నిర్వహణ, సంబంధిత రికార్డులు, భక్తులకు తాగునీరు అందించే చలివేంద్ర కేంద్రం వంటి సౌకర్యాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో ఆలయ ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రిలో పేట్రేగిపోతున్న మైనింగ్ మాఫియా

- చల్లూరు గుట్టల్లో యథేచ్ఛగా బాంబుల మోత
- సర్కార్ భూముల్లోనూ మైనింగ్.. ఖజానాకు గండి
- అనుమతులు, తనిఖీల్లేవు.. పట్టించుకునేవారే లేరు!
- రాత్రింబవళ్లు బ్లాస్టింగ్‌లతో కునుకు కరువైన పల్లెలు
- వందల ఇండ్లకు పగుళ్లు.. రోడ్లు, పొలాలు ధ్వసం
- మొద్దునిద్ర వీడని అధికార యంత్రాంగం





యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 6 : నిత్యం బాంబుల మోత.. రాత్రీపగలు తేడా లేకుండా బ్లాస్టింగ్ రోత.. అనుమతులు ఉండవు.. అడిగేవాళ్లుండరు.. ఆడిందే ఆట.. పాడిందే పాట.. కోట్లలో అక్రమార్జన.. సర్కార్ ఖజానాకు గండి.. ఇదీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని చల్లూరు గుట్టల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్ దందా. కొంతకాలంగా ఆలేరు ముఖ్య నేత కనుసన్నల్లో యథేచ్ఛగా సాగుతున్నది. జిల్లాలోని రాజాపేట, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాలకు సరిహద్దులో చల్లూరు గుట్టలు ఉన్నాయి. సర్వే నంబర్ 322లో సుమారు వెయ్యి ఎకరాలకుపైగా కొండలు ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ, సీలింగ్, ప్రైవేట్ భూములు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలోనే ఈ గుట్టల్లో కొత్తగా ఓ క్రషర్ ప్రారంభించారు. గుట్టలు అనువుగా ఉండటంతో అప్పటినుంచి మైనింగ్ మాఫియా బరితెగించిందివాస్తవానికి అన్ని రకాల అనుమతులు తీసుకోవాల్సి ఉండగా, నిబంధనలకు పాతరేసి పర్మిషన్లు లేకుండా ఇష్టారాజ్యంగా క్రషర్ నడిపిస్తున్నది. గ్రామ పంచాయతీలో గ్రామసభ తీర్మానం, విద్యుత్తు శాఖ, పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్, తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎన్‌వోసీ తదితర అనుమతులు ఉండాలి. ఎలాంటి పర్మిషన్లు లేకపోయినా దర్జాగా వనరులను కొల్లగొడుతున్నది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనింగ్ శాఖ నుంచి గతంలో తీసుకున్న అనుమతులతోనే అక్రమంగా కొనసాగిస్తున్నారు. అనుమతులు లేవని, కేవలం అధికార పార్టీ అండదండలు మాత్రమే ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే పాత పత్రాలు చూపిస్తున్నారనే ప్రచారం ఉన్నది. ఇటీవల కొల్లూరి శ్రీనివాస్ అనే వ్యక్తి ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేసుకోగా, ఎలాంటి అనుమతులు లేవని చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి, రాజాపేట తహసీల్దార్, విద్యుత్తు అధికారులు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పటి కలెక్టర్ హనుమంతరావుకు ఫిర్యాదు చేయగా, కొన్నిరోజుల తర్వాత చర్యలు తీసుకోవాలంటూ మైన్స్ ఏడీ, ఆర్డీవోకు లెటర్ రాసినప్పటికీ వ్యవహారంలో మార్పు రాలేదు. అక్రమ మైనింగ్ అంతా ఆలేరు ముఖ్యనేత కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గంలో ఓ కంపెనీ యజమాని సదరు క్రషర్‌ను ముఖ్య నేతకు బహుమతిగా ఇచ్చారని అప్పట్లోనే ప్రచారం జరిగింది. అంతా ఆ నాయకుడే మేనేజ్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉన్న సమయంలోనే చల్లూరు గుట్టల గురించి ఆ నాయకుడికి అంతా తెలుసనే ప్రచారం జరుగుతున్నది. ఆ నేత అండదండలు ఉన్నా యనే భయంతోనే అధికారులు అక్రమ మైనింగ్ వైపు వెళ్లాలంటేనే జంకుతున్నట్టు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే రూ.కోట్లు కొల్లగొట్టారని తెలుస్తున్నది. అంతేకాకుండా నియోజకవర్గంలో ఏ ప్రభుత్వ నిర్మాణ పని జరిగినా.. ఈ క్రషర్ నుంచే కంకర తీసుకెళ్లాలనే ఒత్తిడి ఉన్నట్టు తెలిసింది. ఇక ఇటీవల చల్లూరు గ్రామస్థులు ఆందోళనలు చేపట్టడంతో కొన్ని రోజులు నిలిపేసి నట్టు డ్రామా చేశారు. మళ్లీ యథావిధిగా నడుస్తుండటంతో దీని వెనుక ఆ నేత హస్తం ఉన్నట్టు తెలుస్తున్నది.

# అశ్వారావుపేటలో అకాల వర్షం

- రోడ్లపై కూలిన చెట్లు.. విరిగిపడిన విద్యుత్ స్తంభాలు
- లేచిపోయిన ఇళ్ల రేకులు.. నేలరాలిన మామిడికాయలు
- ఆందోళనలో రైతులు
- ఇల్లెందులో రాళ్ల వాన



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 6: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో సోమవారం ఈదురుగాలులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. మండలంలోని వినాయకపురం, ఆసుపాక, నారాయణపురం, మల్లాయిగూడెం, పండువారిగూడెం, గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం, నందిపాడు, దురదపాడు, మొద్దులమాడ, ఉట్లపల్లి, అశ్వారావుపేట మున్సిపాలిటీతోపాటు పలు గ్రామాల్లో సుమారు 2గంటలపాటు ఏకధాటిగా కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రంగా ఉండి 2గంటలకు ఒక్కసారిగా వాతావరణం చల్లబడిం ది. ఆకాశం మేఘావృతమై ఈదురుగాలులు ప్రారంభమైన కొద్దిసేపటికే ఉరుములతో కూడిన భారీ వర్షం పడింది. దబ్బతోగుకాలనీలో విద్యుత్ వైర్లపై చెట్టు పడడంతో స్తంభం విరిగిపడింది. రంగాపురం- మొద్దులమాడ, వినాయకపురం- ఉట్లపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పలు గ్రామాలు అంధకారంగా మారాయి. అశ్వారావుపేట-నందిపాడు ప్రధాన రహదారిపై పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. ఈదురుగాలులకు పలువురి ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. అశ్వారావుపేట పట్టణంలో పలు వీధులు పొంగిపొర్లాయి. వర్జీనియా పొగాకు, జీడిమామిడి, మామిడి. మొక్కజొన్న, వేరుశనగ రైతులకు పంట నష్టం జరిగింది. అకాల వర్షానికి రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇల్లెందులో రాళ్ల వాన..ఇల్లెందు, ఏప్రిల్ 6: ఇల్లెందు మండలంలో సోమవారం రాత్రి రాళ్లవాన కురిసింది. దీంతో రైతులు కల్లాల్లో ఆరబోసి ఉన్న మొక్కజొన్న తడిసి ముద్దయింది. కొమరారం సొసైటీ కొనుగోలు కేంద్రం వద్ద ఉంచిన మొక్కజొన్న పంట కూడా తడిసింది. నోటికాడికొచ్చిన మొక్కజొన్న తడవడంతో రైతులకు తీరని నష్టం సంభవించింది.

### భద్రాచలంలో రోడ్లన్నీ జలమయం

భద్రాచలంలో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా గంటపాటు వాన దంచికొట్టింది. రోడ్లన్నీ జలమయమ య్యాయి. కాలనీల్లో కాల్వలు నిండిపోయి చెత్తంతా రోడ్లపైకి చేరింది. రామాలయం పరిసరాల్లో భక్తులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. 2 గంటలపాటు విద్యుత్‌కు అంతరాయం కలిగింది.

# నాదర్‌గుల్ భూముల్లో కదంతొక్కిన రైతులు



- కంచెను ఛేదించుకొని వెళ్లిన రైతు కుటుంబాలు
- వారికి మనోధైరాన్నిచ్చిన హరీశ్, సబితారెడ్డి
- లచ్చమ్మకుంటను పరిశీలించిన ఇరిగేషన్ ఇంజినీర్లు
- డాక్యుమెంట్లు సేకరించిన హైడ్రా అధికారులు
- న్యాయం కోసం ఆదిబట్ల పీఎస్‌కు వెళ్లిన రైతులు

హైదరాబాద్, ఏప్రిల్ 06:అన్నదాతలను భూమి తో విడదీయడం ఎవరిత రమూ కాదని నాదర్ గుల్ రైతులు రుజువు చేశారు. డబ్బు, అధికార బలంతో నిలువరించడమనేది తాత్కాలికమేనని చాటి చెప్పారు. దశాబ్దాలుగా తాతల నుంచి సాగు చేసుకుంటున్న భూములను ఇనుప రేకులతో బంధించి భూమి పుత్రులను ఆ దరిదా పులకు రానీయకుండా చేసిన కుట్రలను ఛేదిం చారు. ఇన్నాళ్లూ అధికారుల చుట్టూ తిరిగినా ఎక్కడా కాసింత అండ దొరక్క నైరాశ్యంలో ఉన్న రైతులకు రెండు రోజుల క్రితం మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబిత ఇంద్రారెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి మనోధైర్యాన్ని కల్పించడంతో ఆశలు చిగురించాయి. దీంతో సోమవారం ఉదయం నాదర్‌గుల్ రైతులు 'మా భూములు మాకేనని' అంటూ రెండేండ్లుగా దూరమైన తమ వ్యవసాయ భూముల్లోకి కుటుంబసమేతంగా వెళ్లారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భూముల వద్దే ఉన్నారు. దాదాపు 40-50 మంది రైతులు భూముల్లోకి వెళ్లడంతో ఇతర రైతుల్లోనూ ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో నిన్నటిదాకా తమ భూములు దక్కుతాయో! లేదోనన్న సందేహంలో ఉన్నామని, ఇప్పుడు భూముల కోసం ఎంతవరకైనా పోరాడుతామని రైతులు తెగేసి చెప్తున్నారు. ఏండ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములు తమకు దక్కేలా చేయాలంటూ రైతులు సాయంత్రం ఆదిబట్ల పోలీసులను ఆశ్రయించారు.

# హోంగార్డుల బలవంతపు బదిలీ..



- టీఏ, డీఏ, హెచ్ఆర్ఏ వర్తించకపోయినా ట్రాన్స్‌ఫర్
- 7లోగా 'ఆర్డర్ టు సర్వ్'కు సమ్మతి తెలుపాలని పోలీసుశాఖ ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 06: టీఏ లేదు, డీఏ లేదు, హెచ్ఆర్ఏ అంతకన్నా లేదు.. అయినప్పటికీ హోంగార్డులు కచ్చితంగా బదిలీ కావాల్సిందేనని కొన్నేండ్లుగా పోలీసుశాఖ ఆదేశాలిస్తూనే ఉంది. తాజాగా 'ఆర్డర్ టు సర్వ్' కింద జనరల్ (పోలీసుశాఖ), జనరల్ క్యాటగిరీలో పనిచేస్తున్న అదర్ డిపార్ట్‌మెంట్ (ఓడీ) హోంగార్డులు ఏయే జిల్లాలకు వెళ్తారో చెప్పే విల్లింగ్ లెటర్ ఇవ్వా లంటూ ఆదేశాలు జారీచేసింది. లేకపోతే జిల్లా ఎస్పీ ఆఫీసు నుంచి ఎవరెవర్ని ఏయే జిల్లాకు పంపుతారో కూడా తెల్వదని, కాబట్టి ముందుగానే విల్లింగ్ లెటర్ ఇవ్వాలని పోలీసు ఉన్నతాధికా రులు ఆ ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఉదాహరణకు ఆదిలాబాద్‌లో రెండేండ్లు, అంతకు ముందునుంచీ పనిచేస్తున్నవారు తప్పకుండ ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు ఫస్ట్ ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే ఏ జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేస్తారో కూడా తెల్వదు. దీంతో జనరల్ డ్యూటీల్లో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డుల్లో భయం పట్టుకుంది. ప్రతియేటా ఇలా దూర ప్రాంతాలకు బదిలీలు చేస్తుండటంతో హోంగార్డులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీఏ లేదు, డీఏ లేదు, హెచ్ఆర్ఏ లేకపోయినా సొంత ఖర్చులతోనే అంతంత దూరం ప్రయాణం చేస్తున్నామని వాపోతున్నారు. కుటుంబం ఒకచోట స్థిరపడినప్పుడు పిల్లల చదువులు, తల్లిదం డ్రుల ఆరోగ్యం రీత్యాజిల్లాహెడ్‌క్వార్టర్స్‌లోనే ఉంటూ.. అంతదూరం ప్రయాణించాల్సి వస్తుం దని అంటున్నారు. సరైన నిద్రలేక, మానసిక ఒత్తిడికి లోనై, తీవ్ర మనోవేదనకు గురవుతున్నా మని వాపోతున్నారు. ఆర్డర్ టు సర్వ్ కింద జరిగే ఈ బదిలీలతో ఆర్థిక సమస్యలు వస్తున్నా యని, జీతం డబ్బుల్లో సగం ప్రయాణాలకు అయిపోతున్నాయని అంటున్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు ఉన్నతాధి కారులకు విజ్ఞప్తి చేసినా.. శాశ్వత పరిష్కార దిశగా ఆలోచన చేయడం లేదని హోంగార్డులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 90 రోజుల్లో హోంగార్డుల సమస్యలు పరిష్కరిస్తా మని నాటి పీసీసీ అధ్యక్షుడిగా హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి.. సీఎం అయ్యాక తమను పట్టించుకో వడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

balagamtv100@gmail.com

# రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్న అమరావతి చట్టబద్ధత బిల్లు



హైదరాబాద్, ఏప్రిల్ 06: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఆమోదించి లోక్‌సభ, రాజ్యసభ బిల్లు సోమవారం రాష్ట్రపతి భవన్ కు చేరుకుంది. బిల్లుపై న్యాయ నిపుణులను సంప్రదించాక ఈ రోజే రాష్ట్రపతి ఆమోదముద్ర వేసే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి . రాష్ట్రపతి ఆమోదం అనంతరం అమరావతి బిల్లు చట్టరూపం దాల్చనుంది. రాష్ట్ర విభవన నాటి నుంచి నేటి వరకు ఏపీకి రాజధాని లేకుండా పోయింది. 2014లో ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏపీకి నూతన రాజధాని అమరావతి ఉంటుందని అందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో మూడు రాజధానుల పేరిట గందరగోళం సృష్టించారు. అమరావతి రైతులతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ ఏకమై వ్యతిరేకించాయి . 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి కూటమి సర్కార్ అధికారంలోకి రావడం, కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు కీలక భాగస్వామ్యంగా మారడంతో అమరావతి రాజధానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ వచ్చింది. చివరకు కేంద్రం సూచనలతో అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చట్ట సవరణ బిల్లుకు తీర్మానం చేసి పంపడం, రెండు రోజుల్లోనే లోక్‌సభ, రాజ్యసభ సమావేశాల్లో ప్రవేశ పెట్టి మూజువాణి ఓటుతో ఈ తీర్మానానికి ఆమోదం తెలుపడంతో ఈ బిల్లును రాష్ట్రపతికి పంపారు.

# పంటలెండుతున్నయ్.. నీళ్లియ్యండి

**ఘనపూర్ ఆయకట్టు ఆగమైతుంది**

**సింగూర్ నుంచి నీటిని విడుదల చేయాలి**

**సర్కార్‌కు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి డిమాండ్**

**ప్రజావాణిలో మెదక్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

మెదక్, ఏప్రిల్ 6 : సాగు నీళ్లు లేక ఘనపూర్ ఆయకట్టు ఆగమైతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సింగూర్ ప్రాజెక్టు నుంచి 0.3 టీఎంసీల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజావాణిలో భాగంగా సోమవారం ఆమె బీఆర్ఎస్ నాయకులతో కలెక్టరేట్‌కు వెళ్లి కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. యాసంగిలో రైతులు ఘనపూర్ ఆయకట్టు కింద వేల ఎకరాల్లో వరి, ఇతర పంటలు సాగుచేసినట్టు తెలిపారు. ఘనపూర్ ప్రాజెక్టులో నీటి నిల్వ లేక రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ డిమాండ్ మేరకు ప్రభుత్వం సింగూర్ ప్రాజెకు నుంచి నీటిని విడుదల చేసినా సంగారెడ్డి సమీపంలో ఉన్న మంజీరా డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయడం లేదని తెలిపారు. హైదరాబాద్ అవసరాల కోసం మంజీరా డ్యామ్‌లో నీటి నిల్వ ఉంచామని అధికారులు చెప్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే మంజీరా డ్యామ్ నుంచి ఘనపూర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం ముందుగా క్రాప్ హాలిడే ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు వరిసాగు చేసిన తర్వాత ప్రభుత్వం ఘనపూర్ ఆయకట్టు కింద వరి సాగు చేయరాదని క్రాప్ హాలిడే ప్రకటించడం సరికాదని అన్నారు. ఆయకట్టు రైతులకు ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అసెంబ్లీలో కోరగా ప్రభుత్వం కమిటీ వేసి నీటిని విడుదల చేస్తామని ప్రకటించిందని, అయినప్పటికీ జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఆమె వెంట జడ్పీ మాజీ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు తదితరులు ఉన్నారు. జఱఎ డ రాశీఖ్ఖ్రీ +బఱఉవం

# రాష్ట్రంలో 1,804 పీఈటీ పోస్టులు ఖాళీ

- **ఎందుకు భర్తీ చేయడం లేదో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలి**
- **ఎక్స్' వేదికగా మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి డిమాండ్**



హైదరాబాద్, ఏప్రిల్ 06: ప్ర భుత్వ పాఠశాల ల్లో 1,804 పీఈ టీ పోస్టులు ఖాళీ గా ఉన్నాయని, ఆ ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయడం లేదో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేయాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పందించారు. క్రీడాకారులైతే ఉద్యోగాలు పక్కా.. అని ఓ వైపు సీఎం అంటున్నారని, విద్యార్థులు మంచి క్రీడాకారులు కావాలంటే పాఠశాల స్థాయి నుంచే శిక్షణ ఇవ్వాలి కదా? అని ఆమె చురకలు అంటించారు. అంతర్జాతీయ స్థాయిలో ఒకరిద్దరికి ఉ ద్యోగాలు ఇవ్వడం కాదని.. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో రాణిస్తున్న తెలంగాణ బిడ్డలందరికీ ఉద్యోగా లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యార్థులకు రూ.8 కోట్ల బడ్జెట్ రిలీజ్ చేయాల్సి ఉన్నా, ఒక్క రూపాయి విడుదల చేయలేదని, ఇటీవల ప్రజాప్రతినిధుల ఆటల పోటీలకు మాత్రం ప్రభుత్వం రూ.18 కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. రూ.200 కోట్లు ఖర్చు పెట్టి మెస్సీతో ఒక్కరోజు ఫుట్‌బాల్ ఆడిస్తే క్రీడాకారులు కాలేరని ధ్వజమెత్తారు

# ఎమ్మెల్యే కవ్వంపల్లికి నిరసన సెగ


- **రాజన్న సిరిసిల్ల జిల్లా కిష్టారావుపల్లిలో చేదు అనుభవం**
- **పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడిస్తారని నిలదీసిన మహిళలు**
- **పేదోళ్లకుగాకుండా నచ్చినోళ్లకే ఇండ్లు ఇచ్చారని తీవ్ర మండిపాటు**
- **రోడ్డుపై గుంతలు పూడ్చాలని అడిగినందుకు మాజీ సర్పంచ్‌పై కాంగ్రెస్ నేత దురుసు ప్రవర్తన**

ఇల్లంతకుంట రూరల్, ఏప్రిల్ 6 : మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కిష్టరావుపల్లిలో నిరసన సెగ తగిలింది. గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవానికి వచ్చి వెళ్తున్న సమయంలో స్థానిక మహిళలు నిలదీయడంతో చేదు అనుభవం ఎదురైంది. 'అయ్యా, కవ్వంపల్లి సారూ.. గ్రామపంచాయతీ ప్రారంభం చేస్తానని మా ఊరికి జోరుగానే వచ్చినవ్. కానీ, మీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు అవుతున్నా మాలాంటి పేదోళ్లకు ఇస్తామన్న ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడికి పోయినయ్. మీ నాయకులు నచ్చినోళ్లకే ఇచ్చుకున్నరు' అంటూ మండిపడ్డారు. పింఛన్లు మంజూరుకాక ఇబ్బందులు పడుతున్నాం. కొత్తవి ఇంకెప్పుడు ఇస్తారు? మహిళలకు రూ. 2,500 ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన్రు, ఇప్పటిదాకా బుడ్డపైసా ఇయ్యలే. మిమ్మల్ని నమ్మి ఓట్లేస్తే మమ్ములను నట్టేట ముంచుతున్రు' అంటూ ఎమ్మెల్యేపై తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. ఓబులాపూర్ నుంచి ముస్కుపల్లికి వచ్చే రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడి వాహనాలు వెళ్లకుండా మారిందని, ఇంకెప్పుడు నిర్మిస్తారని కిష్టారావుపల్లి మాజీ సర్పంచ్ ముస్కు మల్లయ్య, గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యేను ప్రశ్నిస్తుండగా..కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీపీ వెంకటరమణారెడ్డి మధ్యలో కలుగజేసుకుని, 'ఐదేండ్లు నువ్వు సర్పంచ్‌గా ఉన్నావ్. అప్పుడేం ఏం ...?' అంటూ దుర్భాషలాడాడు. దీంతో అక్కడున్న గ్రామస్థులు.. మాజీ ఎంపీపీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీని అక్కడి నుంచి వాహనంలోకి తీసుకెళ్లగా.. ఎమ్మెల్యే కవ్వంపల్లి కూడా సమాధానం చెప్పకుండానే వెళ్లిపోయారు. సమస్యలపై ఎమ్మెల్యేను అడిగే స్వేచ్ఛ తమకు లేదా అని మాజీ సర్పంచ్ ముస్కు మల్లయ్య, స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# కోహెడ మార్కెట్‌పై రేవంత్ కన్ను

**మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర హెచ్చరిక**

**సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నట్టు భూముల చుట్టూ రేవంత్ ప్రదక్షిణ : సబిత**



హైదరాబాద్, ఏప్రిల్ 06: రాష్ట్ర రైతుల ప్రయోజనాల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కోహెడలో కేటాయించిన 200 ఎకరాల భూమిపై ప్రభుత్వ పెద్దల కన్ను పడిందని, ఈ భూమి విలువ ప్రస్తుత మార్కెట్‌లో రూ.3,000 కోట్లు ఉన్నదని, దాన్ని ఎలాగైనా కాజేసేందుకు ముఖ్యమంత్రి, ఆయన అనుయాయులు ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ రంగారెడ్డి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కోహెడలో నిర్వహించిన పండ్ల మార్కెట్ పరిరక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. దళారుల దందాకోసం కోహెడ పండ్ల మార్కెట్ భూములను అమ్మేసేందుకు సీఎం సిద్ధమయ్యారని చెప్పారు. రైతుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోహెడ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పండ్ల మార్కెట్, పూలు, చేపల మార్కెట్ ఏర్పాటుకు 200 ఎకరాలు కేటాయించిందని గుర్తుచేశారు. ఈ భూమిని టీజీఐఐసీకి బదలాయించి కోర్టు వివాదంలో ఉన్న దిల్ భూములను మార్కెట్‌కు ప్రత్యామ్నాయంగా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కమీషన్ల కోసం ముఖ్యమంత్రి వేలాది మంది రైతుల భూమిని టీజీఐఐసీకి అప్పగించి తద్వారా ఆయన అనుయాయులకు కట్టబెట్టాలని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. వెంటనే కోహెడలో పండ్ల మార్కెట్ పనులు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతుల కోసం ముఖ్యమంత్రి ఆలోచించకుండా నలుగురైదుగురు దళారుల కోసం తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌తో గతంలో ఎదురైన ట్రాఫిక్, పొల్యూషన్ వంటి సమస్యల నుంచి పరిష్కారం కోసం భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కోహెడలో 200 ఎకరాల్లో మార్కెట్ నిర్మించాలని గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. తానుకూడా మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నందున మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తనతో కొట్లాడి రూ.10 కోట్లు పండ్ల మార్కెట్ కోసం తీసుకొచ్చారని గుర్తుచేశారు. భూసేకరణ సమయంలో రైతులకు రూ.17 కోట్ల పరిహారం ఇచ్చామని తెలిపారు. మార్కెట్ నిర్మాణం కోసం రూ.350 కోట్లను బీఆర్ఎస్ సర్కార్ కేటాయించిందని, 2020లో జీవో 11 ద్వారా ఈ మార్కెట్‌ను నోటిఫై కూడా చేశామని, జీవో 2016 ప్రకారం రూ.350 కోట్లు బ్యాంకులో జమ చేశామని చెప్పారు. ఈ స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శాశ్వత పండ్ల మార్కెట్, కోల్డ్ స్టోరేజీ, పూలు, చేపల మార్కెట్ నిర్మాణానికి రూ.వెయ్యికోట్ల అంచనాలతో డీపీఆర్ తయారు చేశామని తెలిపారు. నిధులు, భూమి ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ నిర్మాణాన్ని పక్కనబెట్టి ఈ భూమిని అమ్మాలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు

# నష్టాల్లో ప్రారంభమై లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

**787 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్**



హైదరాబాద్, ఏప్రిల్ 06: భారత స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్ నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ, మధ్యాహ్నం నుంచి లాభాలబాటపట్టాయి. ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 787 పాయింట్ల లాభంతో ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 73,477.53 పాయింట్ల వద్ద స్వల్ప నష్టంతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో మరింత నష్టపోయి 72,728.66 పాయింట్ల కనిష్ఠ స్థాయికి చేరింది. ఇదే సమయంలో ఇరాన్-అమెరికా మధ్య కాల్పులు విరమణ అంశంలో ప్రకటన వెలువడటం మార్కెట్ వర్గాలకు కలిసొచ్చింది. మార్కెట్ లాభాలబాట పట్టింది. ఒక దశలో సెన్సెక్స్ 74,207.46 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 787.30 పాయింట్ల (1.07 శాతం) లాభంతో 74,106.85 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 255.15 పాయింట్ల (1.12 శాతం) లాభంతో 22,968.25 పాయింట్ల వద్ద ముగిసింది. లాభాల కారణంగా ఇన్వెస్టర్ల సందప ఒక్క రోజే ఏకంగా రూ.5 లక్షల కోట్లు పెరిగింది. దీంతో భారతీయ మార్కెట్ల విలువ రూ.427 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ రోజు కన్స్యూమర్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ షేర్లు దూసుకెళ్లగా, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ షేర్లు మాత్రం భారీగా నష్టపోయాయి. ఇక, డాలర్‌తో రూపాయి మారకం విలువ స్వల్పంగా బలపడి 93.05గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర108 డాలర్లకు చేరింది. బంగారం ఔన్స్ 4689 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ రోజు సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎల్‌అండ్ టీ, అల్ట్రా టెక్ సిమెంట్, టైటాన్ సంస్థలు లాభాల్లో ముగిశాయి. మార్కెట్ పుంజుకోవడానికి ప్రధాన కారణం.. ఇరాన్, అమెరికా మధ్య కాల్పుల విరమణ ప్రతిపాదనలో ముందడుగు పడటమే. ఇరు దేశాలకు చెందిన ప్రతిపాదనలు రెండు వైపులా చేరాయి. ఈ పరిణామంతో క్రూడాయిల్ ధర తగ్గింది. రూపాయి విలువ బలపడింది.

# పిచ్చెక్కిపోతున్న ట్రంప్ ? ఇరాన్ మొత్తం పేల్చేస్తా..!

- **గల్ఫ్ కూ అదే గతన్న టెహ్రాన్..!**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 06: ఇరాన్‌పై అకారణంగా యుద్ధం ప్రారంభించిన అమెరికా-ఇజ్రాయెల్ కు ఇప్పుడు ఏం చేయాలో పాలుపోవడం లేదు. యుద్ధం రెండో నెలకు చేరుకున్నా ఎప్పట్లోగా ముగుస్తుందో చెప్పలేని పరిస్థితి. దీంతో ఓవైపు అణు దాడి భయాలు కూడా నెలకొన్నాయి. ఇలాంటి సమయంలో మంగళవారం లోగా తనతో ఒప్పందం చేసుకోవాలని, లేకపోతే ఇరాన్ మొత్తాన్ని పేల్చేస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (సశీఖుశ్రీస ̄ తీబఎజూ) చేసిన హెచ్చరికలు ప్రపంచాన్ని కలవరపెడుతున్నాయి. దీనికి ఇరాన్ కూడా ఘాటు కౌంటర్ ఇచ్చింది. మంగళవారం తన గడువు ముగిసేలోపు అమెరికాతో శాంతి ఒప్పందానికి రాలేకపోతే 'మొత్తం ఇరాన్‌ను పేల్చేస్తానని' డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ పౌరులకు అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలపై దాడి చేస్తానని ట్రంప్ బెదిరిస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి పలు హెచ్చరికలు చేసిన ట్రంప్.. ఈసారి ఏం చేయబోతున్నారన్న ఉత్కంఠ నెలకొంది. అయితే ట్రంప్ హెచ్చరికలపై స్పందించిన ఇరాన్ .. అదే జరిగితే ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలలోని మౌలిక సదుపాయాలపై కూడా ఇలాంటి దాడులతో ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. అమెరికన్ మీడియా సంస్థలకు ఇస్తున్న ఇంటర్వ్యూలలో ట్రంప్.. రాబోయే 48 గంటల్లో ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదరకపోతే మేం మొత్తం దేశాన్ని పేల్చేస్తామని హెచ్చరికలు చేశారు. శాంతి ఒప్పందానికి అవకాశం ఉందని, వారు ఒప్పందం చేసుకోకపోతే అక్కడ ఉన్న ప్రతిదాన్నీ పేల్చేస్తానని ఆయన హెచ్చరించారు. ఇరాన్ పూర్తిగా నాశనమైపోయిందని, ప్రతిరోజూ పరిస్థితి మరింత దిగజారబోతోందని ట్రంప్ చెప్పుకొచ్చారు. ట్రంప్ అల్టిమేటానికి ప్రతిస్పందనగా.. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. మీ దుందుడుకు చర్యలు అమెరికాలోని ప్రతి ఒక్క కుటుంబాన్ని నరకప్రాయంలోకి నెడుతున్నాయన్నారు. అంతేకాకుండా, ట్రంప్.. నెతన్యాహు ఆదేశాలను పాటిస్తున్నారని ఆరోపించారు. ఇరాన్ ప్రజల హక్కులను గౌరవించాలని, ఈ ప్రమాదకరమైన ఆటను ముగించాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 06: దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ్ బెంగాల్ లోనూ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలోని అధికార టీఎంసీ మరోసారి విజయం సాధించాలని కృషి చేస్తోంది. అయితే బీజేపీ మాత్రం ఈ సారి బెంగాల్ సీఎం సీటు తమదేనని ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ పరిణామాల మధ్య బెంగాల్ సీఎం మమత బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను మతపరంగా విడదీసి తద్వారా రాజకీయంగా లబ్ధి పొందేందుకు మరో పహల్గామ్ లాంటి ఘటనలు సృష్టించే అవకాశం ఉందని మమత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి డ్రామాల నేపథ్యంలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని తీవ్రమైన ఆరోపణలు చేశారు. దేశ సరిహద్దు వద్ద నిఘాను పటిష్టంగా ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అవుతూందని ఆమె విమర్శించారు. తమ వైఫల్యాన్ని కప్పి పుచ్చుకునేందుకు రాష్ట్రంలో చొరబాట్లు అంటూ పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. కలకత్తా వరకు దాడులు చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి హెచ్చరిస్తుంటే.. మోదీ మౌనం వహించడం దారుణం అని బెంగాల్ సీఎం మమత పేర్కొన్నారు. బెంగాల్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఈ విషయంపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి బెంగాల్ ఎన్నికలే ముఖ్యం అని.. పాకిస్థాన్ బెదిరింపులు కాదని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాదియా జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో మమతా బెనర్జీ ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే మమత వ్యాఖ్యలపై బెంగాల్ బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఆమె వ్యాఖ్యలు దురదృష్టకరం అని దేశ సైన్యాన్ని అవమానించే విధంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఫైర్ అయ్యారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే మమతా బెనర్జీ.. ప్రజల్లో ఇలాంటి భయాందోళనలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇక బెంగాల్ లోఅసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో రాజకీయాలు రోజురోజుకీ మరింత హీటెక్కుతున్నాయి. ప్రధాన పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నాయి. 294 అసెంబ్లీ స్థానాలకు గానూ బెంగాల్ లో ఏప్రిల్ 23, 29 రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇక మే 4న ఫలితాలు విడుదల కానున్నాయి.

# అమృత్ భారత్ 3.0 వచ్చేసింది

**వందేభారత్‌ను మించి - తొలిగా ఈ రూట్ లోనే.**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 06: రైల్వే శాఖ ప్రయాణీకులకు గుడ్ న్యూస్ చెప్పింది. వందేభారత్ నుంచి వరుసగా పలు రకాలైన అధునాతన సదుపాయాలతో కొత్త రైళ్లను ప్రవేశ పెడుతోంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా అమృత్ భారత్ కు మంచి ఆదరణ కనిపిస్తోంది. కాగా, ఇప్పుడు అమృత్ భారత్ 3.0 వర్షన్ ను రైల్వే మంత్రి ఆవిష్కరించారు. వందేభారత్ ను మించిన సదుపాయాలతో తీర్చి దిద్దిన ఈ రైళ్లు పట్టాలెక్కేందు కు సిద్ధమయ్యాయి. తొలి రైలు రూటు ఖరారు చేసారు. రైల్వే శాఖ కొత్త సాంకేతికతను వినియోగిస్తూ.. ప్రయాణీకులకు సౌకర్యాల పెంపు పైన ప్రధానంగా ఫోకస్ చేస్తోంది. వందేభారత్.. వందేభారత్ స్లీపర్.. అమృత్ భారత్ తీసుకొచ్చిన రైల్వే శాఖ ఇప్పుడు మరో కొత్త వెర్షన్ ను ఆవిష్కరించింది. ప్రస్తుతం ఉన్న అమృత్ భారత్ రైళ్లు కేవలం నాన్ ఏసీ బోగీలతో నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమృత్ భారత్ 3.0 రైళ్లలో ఏసీ బోగీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కొత్త రైలు నమూనాలను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పరిశీలించారు. ప్రయాణీకు లకు త్వరలోనే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ 3 .0 ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు రైల్వే శాఖ చర్యలు చేపడుతోంది. ఇందులో ఏసీ కోచ్‌లు, కొత్త ఇంటీరియర్ డిజైన్ తో తీర్చి దిద్దారు. ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు.. అప్‌గ్రేడ్ చేసిన ఫీచర్లతో రూపకల్పన చేసారు. ఇందు లో నాన్-ఏసీ కోచ్‌లతో పాటు ఏసీ కోచ్‌లను కూడా ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న అమృత్ భారత్ రైలు సర్వీసుల కంటే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ 3.0 రూపకల్పనలో భిన్నంగా ఉంటుంది. ప్రస్తుతం అమృత్ భారత్ రైళ్లల్లో కేవలం జనరల్, స్లీపర్ క్లాస్ మాత్రమే ఉన్నాయి. అయితే అమృత్ భారత్ 3.0 వెర్షన్‌లో ఏసీ కోచ్‌లను సైతం ఏర్పాటు చేస్తున్నారు. అమృత్ భారత్ 1.0, 2.0 రైళ్ల నిర్వహణ అనుభవంతో వీటిని రూపొందిస్తున్నారు. వీటిల్లో దూరపు ప్రయాణాలు చేసే వారు.. ఏసీ ప్రయాణం కోరుకునే వారి కోసం వీటిని రూపొందించారు. తొలి అమృత్ భారత్ 3.0 ను అయోధ్య నుంచి పాట్నా వరకు నడిపే అవకాశం ఉంది. అదే విధంగా సికింద్రాబాద్ - తిరుపతి- విశాఖ అమృత్ భారత్ దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. దీని పైన రైల్వే శాఖ అధికారికంగా నిర్ణయం వెల్లడించాల్సి ఉంది.

balagamtv100@gmail.com

# అన్నదాతలకు షాక్..

25 నుంచి 30 లక్షల ఎకరాల రైతుభరోసా సాయంలో కోత పెట్టే దిశగా సర్కార్ అడుగులు వేస్తున్నట్టు తెలుస్తున్నది. ఇందుకు వివిధ కారణాలను చూపుతున్నది. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో ఏటా 153 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయంగా రైతుబంధు నగదు పంపిణీ చేసేది. ఇప్పటి కాంగ్రెస్ సర్కార్ మొన్నటి వానకాలంలో వివిధ సాకులు చూపుతూ 145.73 లక్షల ఎకరాలకే రైతుభరోసా నగదు సాయాన్ని రైతులకు పంపిణీ చేసింది. ఈ యాసంగిలోనూ ఇదే భూమికి ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంటే బీఆర్ఎస్ సర్కార్‌తో పోల్చితే కాంగ్రెస్ సర్కార్ ఇక్కడే 7.27 లక్షల ఎకరాలకు కోతపెట్టింది. శాటిలైట్ సర్వేలో 11 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయలేదని తేల్చింది. ఈ రెండూ కలిపి రైతుభరోసా కోత పెట్టే భూమి విస్తీర్ణం 18.27 లక్షల ఎకరాలకు పెరిగింది. ఇది మొత్తం 145.73 లక్షల ఎకరాల్లో 112 లక్షల ఎకరాల్లోనే శాటిలైట్ సర్వేచేసింది. అంటే ఇంకా సుమారు 34 లక్షల ఎకరాల్లో సర్వే చేయాల్సి ఉన్నది. ఇందులో కనీసంగా 5 నుంచి 8 లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేయలేదని తేల్చే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఈ లెక్కన పంటలు సాగులోలేని భూమి 26.27 లక్షలకు పెరుగుతుంది. ఇంకా కోత పెట్టాలనుకుంటే ఇది మరింత పెరిగే అవకాశం ఉన్నదని తెలిసింది. వివిధ కారణాలు చూపుతూ దానిని 30 లక్షల ఎకరాల వరకు పెంచే అవకాశం ఉన్నట్టు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వం సాగులోలేని భూములకు రైతుబంధు ఇచ్చిందని, వాటన్నింటినీ తాము ప్రక్షాళన చేస్తామంటూ కాంగ్రెస్ సర్కార్ గొప్పలు చెప్పింది. ఆ తర్వాత ఏ దాది క్రితం సాగులోలేని భూములను సర్వే చేయించింది. ఆ నాడు సుమారు 2.5 లక్షల భూమి ఉన్నట్టు గుర్తించారు. ఆ సర్వేలో కొన్నిచోట్ల కేవలం ఆ సీజన్‌కే పంట వేయని భూములను చేర్చినట్టు తెలిసింది. ఆ భూములు పంటలు సాగు చేసుకొనే భూములేనని, జాబితాలో నుంచి తొలగించొద్దంటూ బాధిత రైతులు ప్రభుత్వాన్ని వేడుకొన్నారు.కానీ ప్రభుత్వం ససేమిరా అన్నది. ఒకవేళ పంటలు సాగుచేస్తే అప్పుడు భరోసా ఇస్తామంటూ సుద్దులు చెప్పింది. ఆ తర్వాత రైతులు ఆ భూముల్లో పంటలు వేసినా ఇప్పటివరకు రైతుభరోసా రావడం లేదు. ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు సర్కార్ ఒప్పుకోవడం లేదు. దీంతో ఇప్పటికీ బాధిత రైతులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వం స్పందించి సాగుచేస్తున్న తమ భూములను నిషేధిత జాబితాలో నుంచి తొలగించి, రైతుభరోసా ఇవ్వాలని కోరుతున్నారు.

## అప్పుల ఊబిలో పౌర సరఫరాల శాఖ..

2025 ఏప్రిల్ 1వ తేదీకి ముందు తీసుకున్న అప్పుల్లో ఎంత చెల్లించిందనే వివరాలను సర్కార్ ఈ పట్టికలో పొందుపర్చలేదు. అయితే అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ప్రస్తుతం కార్పొరేషన్ అప్పు రూ.75వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా.నయాపైసా ఇవ్వని కాంగ్రెస్.. సివిల్ సైప్లైస్ అప్పులు రోజురోజుకూ పెరిగిపోవడానికి కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యమే కారణమని విమర్శలున్నాయి. ధాన్యం కొనుగోళ్లకు, రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నుంచి సబ్సిడీ నిధులు రావాల్సి ఉంటుంది. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సబ్సిడీ బకాయిలు చెల్లించడం లేదని తెలిసింది. ఇప్పటివరకు ఖజానా నుంచి సివిల్ సైప్లైస్‌కు నయాపైసా ఇవ్వలేదని తెలిసింది. దీంతో తప్పని పరిస్థితిలో అప్పు చేయాల్సి వస్తున్నదని చెప్తున్నారు. సీజన్ మొదలైందంటే చాలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తున్నదని అధికారులు వాపోతున్నారు. ప్రస్తుతం ఈ శాఖ ద్వారా ధాన్యం కొనుగోలుతో పాటు సన్నబియ్యం పంపిణీ, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రభుత్వం అమలుచేస్తున్నది. ఈ పథకాలకు సంబంధించి ఏటా రూ.4వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉం టుంది.కానీ ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని తెలిసింది. అప్పులు తీసుకొచ్చి వీటికి చెల్లిస్తున్నట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి నెలలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్ర ఆరోపణలు చే శారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సివిల్ సైప్లైస్‌కు నిధులు ఇవ్వకపోవడం వల్ల సంస్థ అప్పులు పెరిగిపోయాయని, ప్రస్తుతం అప్పులు రూ.52 వేల కోట్లు ఉన్నాయని ఆరోపించా రు. కానీ అప్పుడు విమర్శించిన వారే ఇప్పు డు అంతకుమించి అప్పులు చేస్తుండటం గమనార్హం. బీఆర్ఎస్ పదేండ్లలో రూ.52 వేల కోట్ల అప్పులు చేస్తే, కాంగ్రెస్ ఒక్క ఏడాదిలోనే రూ.54,491 కోట్ల రుణాలు సేకరించడం విస్మయం కలిగిస్తున్నది.

## మహిళలకు తులం బంగారం హామీ.. మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన!

ప్రశ్నిస్తున్న పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా మహిళలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదని పదేపదే ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూనే ఉన్నారు ప్రతిపక్ష పార్టీల నాయకులు. ఈ క్రమంలోనే బిజెపి నాయకుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆరు గ్యారెంటీల అమలుపైన సవాల్ విసిరారు. దీనికి స్పందించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తాము ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో ఎక్కువ భాగం ఇప్పటికే అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. మిగిలిన హామీలను కూడా త్వరలోనే అమలు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ముఖ్యంగా తులం బంగారం హామీలు కూడా త్వరలోనే అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తమ ఐదేళ్ల పదవీకాలం ముగిసే లోపు అన్ని హామీలను నెరవేరుస్తామని, ఆ తర్వాత ప్రజల వద్దకు వెళదామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ 420 హామీలు అంటూ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రజలను ఏవిధంగా పక్కదారి పట్టించాలో బి ఆర్ ఎస్ కు బాగా తెలుసని ఆయన విమర్శలు చేశారు. తాము చాలా వాస్తవికంగా ఉంటూ, ఆచరణ యోగ్యమైన హామీలు, పథకాలను ప్రజల కోసం అమలు చేస్తామని పేర్కొన్నారు. కొంత జాప్యం జరిగినప్పటికీ ఇచ్చిన అన్ని హామీలను 100% నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సీనియర్ మంత్రులకు మధ్య విభేదాలు ఉన్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి శ్రీధర్ బాబు కొట్టిపారేశారు. రాష్ట్ర మంత్రివర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళుతుందన్నారు. తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్చుకోలేక ప్రతిపక్షాలు అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షులుగా తాను ఉన్నానన్న ప్రచారం పైన స్పష్టత ఇచ్చిన ఆయన, బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారు అంటూ ప్రశంసించారు.

## కాంగ్రెస్ అరాచకంపై గర్జించిన గజ్వేల్

సిద్దిపేట, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ మూకలపై గజ్వేల్ గడ్డ గర్జించింది. కేసీఆర్ జోలికొస్తే ఖబడ్దార్ అంటూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా హెచ్చరించారు. గజ్వేల్‌లోని కేసీఆర్ అధికారిక క్యాంపు కార్యాలయంపై మూడు రోజుల క్రితం కాంగ్రె స్ నాయకులు చేసిన దాడికి నిరసనగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన బంద్ విజయవంతమైంది. వ్యాపార, వాణిజ్య సంస్థలు సహా సబ్బండ వర్ణాలు స్వచ్ఛందంగా పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి నేతృత్వంలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో గేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.ప్రయాణికులు ఇబ్బందులకు గురికావొద్దని కొద్దిసేపటి తర్వాత ఆందోళన విరమించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ ఆర్టీసీ డిపో నుంచి ప్రజ్ఞాపూర్ చౌరస్తా మీదుగా ప్రధాన వీధుల గుండా బీఆర్ఎస్ శ్రేణులు భా రీ బైక్ ర్యాలీ తీశారు. దారిపొడవునా ఎటుచూసినా గులాబీ జెండాలు కనిపించగా, కేసీఆర్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మూ కలను ఎక్కడికక్కడ తరిమికొడుతాం, కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బంద్‌ను అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్ర.. గజ్వేల్‌లో శాంతియుతంగా కొనసాగుతున్న బంద్‌ను విచ్ఛిన్నం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు చేసినా అవి ఫలించలేదు. ఉదయం పది గంటల సమయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి తన పార్టీ కార్యకర్తలతో కలిసి పోలీస్‌స్టేషన్ ముందునుంచి వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు బయటకు రావద్దని సూచించారు. అదే మార్గంలో ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్‌కు అనుకూల నినాదాలు చేయడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పరిస్థితి చేయి దాటిపోతుందేమోనని ఆంక్షారెడ్డిని ఇంటికి పంపిన పోలీసులు.. ఆ మార్గంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అదే మార్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి భారీగా తరలివెళ్తుండటంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు పహారా కాశారు.

## అన్నదాతలకు షాక్..

కూడా ఖరారు చేసిన ట్టుగా తెలిసింది. ఈ యాసంగిలోనే దీనికి సిద్ధమవుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.కేవలం పంటలు సాగుచేసిన భూములకే భరోసా ఇవ్వాలని, పంటలు వేయని భూములకు కోత పెట్టాలనే అం శాన్ని సర్కార్ తెరపైకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో పంటలు వేయని భూ ములను లెక్కించేందుకు శాటిలైట్ సర్వేను ఎంచుకొన్నది. ఈ బాధ్యతను వ్యవసాయ యూని వర్సిటీకి అప్పగించింది. అధికారులు తొలుత వివిధ జిల్లాల్లో సర్వేను పూర్తిచేశారు. ఇందులో భాగంగానే 1.12 కోట్ల ఎకరాల్లో శాటిలైట్ సర్వే పూర్తి చేసినట్లు తెలిసింది. 11 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేదని సర్వేలో గుర్తించిన బృందాలు వ్యవసాయ శాఖకు నివేదిక ఇచ్చినట్టుగా సమాచారం. దీంతో సాగుచే యని భూములకు రైతుభరోసా ఇవ్వొద్దనే ఆలోచనలో ప్రభుత్వం ఉండటంతో ఆ భూములకు రైతుభరోసా కోత పెట్టే అవకాశం ఉన్నది.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు


- బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్
- అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక



హైదరాబాద్, ఏప్రిల్ 05: వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

# అమిత్ షా పర్యటనలో ఘర్షణ

- సీరియస్‌గా తీసుకున్న ఇసి
- డిసిపి సహా ముగ్గురి సస్పెన్షన్



న్యూఢిల్లీ,ఏప్రిల్6 : పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్దార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపిం చింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెన ర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.

# బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

- వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు
- ట్రాఫిక్ ఎస్ఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం



పెద్దపల్లి,ఏప్రిల6 : డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మందుబాబులు వేసిన ఒక మాస్టర్ ఎ÷-లాన్ డైరెక్టుగా పోలీసులకే దొరికిపోయింది. పోలీసులు ఎక్కడెక్కడ చెకింగ్ చేస్తున్నారో ముందే సమాచారం తెలుసుకునేందుకు వారు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. అయితే, ఆ గ్రూప్‌లోకి నేరుగా ట్రాఫిక్ ఎస్ఐ ఎంట్రీ ఇవ్వడంతో మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. గోదావరిఖని ప్రాంతంలో కొంతమంది మందుబాబులు కలిసి 'పోలీస్ మామల స్క్వాడ్' పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించారు. కేవలం ఇద్దరితో మొదలైన ఈ గ్రూప్, చూస్తూనే వేల మంది సభ్యులకు చేరుకుంది. ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. పట్టణంలో ఎక్కడైనా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుంటే, వెంటనే ఆ లొకేషన్ వివరాలను గ్రూప్‌లో షేర్ చేయడం. దీనివల్ల మందుబాబులు ఆ మార్గాల్లో వెళ్లకుండా ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుని పోలీసుల కళ్లుగప్పేవారు. ఇటీవల వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అతని సెల్ ఫోన్ తనిఖీ చేయగా ఈ వింత వాట్సాప్ గ్రూప్ వ్యవహారం బయటపడింది. ఆ గ్రూప్‌లోని మెసేజ్‌లను చూసిన స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ, వెంటనే అందులో ఒక సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశారు. 'అరేయ్ మామ.. నేను ట్రాఫిక్ ఎస్ఐని రా మామ.. నా మీదే గ్రూప్ పెడతారా?' అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. 'నేను గోదావరిఖని మున్సిపల్ చౌరస్తాలో చెకింగ్ చేస్తున్నాను, దమ్ముంటే రండిరా మామ చూసుకుందాం' అని సవాల్ విసిరారు. ఆ వీడియోను చూసిన మందుబాబులు ఒక్కసారిగా హడలిపోయారు. వెంటనే గ్రూప్ నుండి లెఫ్ట్ అవ్వడం ప్రారంభించారు. అయితే ఎస్ఐ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా.. 'ఎవరూ వెళ్ళిపోకండి, మీ అందరి నెంబర్లు సేవ్ చేసుకున్నాను, ఫోటోలు కూడా తీశాను. మీ అందరికీ త్వరలోనే ఒక స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ పెడతాను, అందరూ రండి' అని అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. మందుబాబుల 'స్మార్ట్ ప్లాన్' పోలీసుల చేతికి చిక్కడంతో ఇప్పుడు గోదావరిఖనిలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. పోలీసులు సాంకేతికతను వాడుకుని మరీ మందుబాబుల ఆట కట్టించడంతో, ఇప్పుడు ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులంతా పోలీసులకు ఎక్కడ దొరికిపోతామో అని బిక్కుబిక్కుమంటున్నారు.

# సింగరేణి కార్మికులకు శుభవార్త

### సహజ మరణానికి కూడా పదిలక్షల బీమా

హైదరాబాద్,ఏప్రిల్6 : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్మికుల సంక్షేమం దిశగా మరో కీలక అడుగు పడింది. సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవతో, కార్మికులకు లభించే బీమా సౌకర్యం ఇప్పుడు మరింత విస్తృతమైంది. ఇకపై ప్రమాదవశాత్తు జరిగే మరణాలకే కాకుండా, సహజ మరణానికి కూడా రూ. 10 లక్షల ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. సాధారణంగా బ్యాంకులు ప్రమాద బీమాను మాత్రమే అందిస్తుంటాయి. అయితే, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం యూనియన్ బ్యాంక్ అధికారులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికులందరికీ జీతాల ఖాతాలు అదే బ్యాంకులో ఉండటంతో, సామాజిక బాధ్యతలో భాగంగా ఈ అదనపు ప్రయోజనాన్ని కల్పించేందుకు బ్యాంక్ అంగీకరించింది. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇది వర్తిస్తుంది. ఈ నూతన బీమా విధానం ఈ నెల 1వ తేదీ నుండే అమలులోకి వచ్చింది. దీని కోసం కార్మికులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా ఉచితంగా అందించే సేవ. సింగరేణి వంటి కష్టతరమైన వృత్తిలో ఉన్న కార్మికులకు ఈ పథకం పెద్ద అండగా నిలవనుంది.

విధి నిర్వహణలో కాకుండా, ఇంటి వద్ద సహజంగా మరణించినా వారి కుటుంబాలకు ఈ 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుంది. ఇది కార్మిక కుటుంబాల్లో భరోసాను నింపుతోంది. సింగరేణి చరిత్రలో ఇలా సహజ మరణానికి కూడా భారీ మొత్తంలో బీమా వర్తించడం ఇదే తొలిసారి అని కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యాజమాన్యం , యూనియన్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయంపై కార్మికుల నుండి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## హింసను ప్రోత్సహిస్తే సహించేది లేదు

### బాల్క సుమన్‌కు మంత్రి వివేక్ హెచ్చరిక

న్యూఢిల్లీ,ఏప్రిల్6 : ఖబడ్దార్ బాల్క సుమన్.. చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. హింసను ప్రోత్సాహించే ఎవరిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం (ఏప్రిల్ 4) జరిగిన క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై మంత్రి వివేక్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గంలో ఈ సారి ప్రజాస్వామ్య పద్ధతిలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికే అందుకు నిదర్శమని పేర్కొన్నారు. మొదటి నుంచి ఎన్నికలు సజావుగా సాగేందుకు మేం సహకరించామని.. కానీ బాల్క సుమన్, బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే బాల్క సుమన్, బీఆర్ఎస్ శ్రేణులు మా కాన్వాయ్?పై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బెదిరించి ఏకగ్రీవాలు చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్న చరిత్ర బాల్క సుమన్‌దని విమర్శించారు. బాల్క సుమన్ మాదిరిగా బెదిరింపు, రౌడీ రాజకీయాలు మేం ఎప్పుడు చేయలేదు.. భవిష్యత్‌లో కూడా చేయబోమని పేర్కొన్నారు. అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదన్నారు. గత ఎన్నికల్లో సుమన్ తమను బట్టలిప్పి కొడతానని వ్యాఖ్యలు చేసినందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని.. మళ్లీ అలాగే వ్యవహరిస్తే ఈసారి కూడా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని.. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్?గా ఎన్నికైన వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

## బైక్ ప్రమాదంలో ఇద్దరి మృతి

### కుటుంబాల్లో తీరని విషాదం

జగిత్యాల,ఏప్రిల్6: ఒక్కగానొక్క కొడుకులు అల్లారు ముద్దుగా పెంచారు. బైక్ కావాలంటే కొనిచ్చారు. కానీ ఆ బైకే వారి ప్రాణాలు తీస్తుందని ఆ తల్లిదండ్రులు ఊహించలేదు. జగిత్యాల జిల్లాలో జరిగిన బైక్ ప్రమాదంలో ఇద్దరు చనిపోవడం తీవ్ర విషాదం మిగిల్చింది. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల శివారులో జరిగింది ఈ ప్రమాదం. రోడ్డుపై ఆగి ఉన్న లారీని బైక్ వెనుక నుంచి ఢీకొటడంతో ఆదిత్య అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. మరో యువకుడు విగ్నేష్ తీవ్రంగా గాయపడ్డాడు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యలోనే మృతి చెందాడు. పెగడపల్లి నుండి కోరుట్ల సమీపంలో ఫంక్షన్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరిగింది. మృతులు ఇద్దరూ తమ కుటుంబాలకు ఒక్కగానొక్క కొడుకులు. కుమారుల మృతితో కన్నతల్లుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

## సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత


హైదరాబాద్,ఏప్రిల్6: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రూ.50 లక్షల విలువైన గంజాయితోపాటు, రూ.72,500 నగదును రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయానికి యత్నించిన నలుగురిని అరెస్టు చేశారు. తుని నుంచి రైలులో హైదరాబాద్, ముంబయికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

హైదరాబాద్,ఏప్రిల్6: హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్‌ఎంసీ కొరడా ఝుళిపించింది. ఆరు జోన్లలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలు, షెడ్లను జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. జాంబాగ్ వద్ద ఆక్రమణల తొలగింపు చర్యలను కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. అత్తాపూర్ సర్కిల్ వద్ద రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతను అధికారులు చేపట్టారు. ఆరాంఘర్ నుంచి డెయిరీ ఫామ్ చౌరస్తా వరకు అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. పోలీసులతో యజమానులు వాగ్వాదానికి దిగడంతో ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

balagamtv100@gmail.com

# 'ఫౌజీ' సెట్స్ నుంచి లీకైన ఫోటోలు..






## కఠిన హెచ్చరిక జారీ చేసిన ప్రభాస్ మూవీ టీం

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియాడికల్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'సీతారామం' వంటి క్లాసిక్ హిట్ తర్వాత హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ దశలో శరవేగంగా సాగుతోంది. ఇలాంటి సమయంలో మూవీ టీంకు షాక్ ఇస్తూ సెట్స్ నుంచి కొన్ని ఫోటోలు లీక్ కావడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. మొదట ఈ ఫోటోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ద్వారా రూపొందించబడినవని అనుమానించినప్పటికీ, అవి నిజమైన షూటింగ్ స్టిల్స్ అని తర్వాత స్పష్టమైంది. ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చిత్ర యూనిట్ తీవ్రంగా స్పందించింది. ఈ లీక్స్ సినిమా అనుభవాన్ని దెబ్బతీస్తాయని పేర్కొంటూ వెంటనే వాటిని షేర్ చేయడం ఆపాలని అభిమానులు, నెటిజన్స్‌కు విజ్ఞప్తి చేసింది చిత్ర బృందం. మూవీ టీం అధికారికంగా విడుదల చేసిన ప్రకటనలో, ఫౌజీ సెట్స్ నుంచి లీకైన కొన్ని ఫోటోలు మా దృష్టికి వచ్చాయి. మేము ఎంతో కష్టపడి, అత్యంత జాగ్రత్తగా రూపొందిస్తున్న అనుభవాన్ని ఈ లీక్స్ దెబ్బతీస్తున్నాయి. వెండి తెరపై ప్రేక్షకులకు అందించబోయేది మరింత గొప్పగా ఉంటుంది. కాబట్టి లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేయకూడదని కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అదే సమయంలో, ఈ హెచ్చరికను పట్టించుకోకుండా లీక్ ఫోటోలను షేర్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూడా స్పష్టం చేశారు. ఈ చిత్రం పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, ఎమోషన్ మేళవింపుగా తెరకెక్కుతున్నట్లు సమాచారం. ప్రభాస్ లుక్, కథ, ట్రీట్మెంట్ అన్నీ ప్రత్యేకంగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో భారీ హైప్ నెలకొంది. ఇటీవల పెద్ద సినిమాల విషయంలో సెట్స్ నుంచి ఫోటోలు, వీడియోలు లీక్ కావడం సాధారణంగా మారింది. దీనిని అరికట్టేందుకు చిత్ర బృందాలు మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. 'ఫౌజీ' టీం కూడా ఇప్పుడు లీక్స్‌పై కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైందని ఈ సంఘటనతో స్పష్టమవుతోంది.

# 'బైకర్'పై రామ్ చరణ్ ప్రశంసలు ..






శర్వానంద్ సినిమాకు మెగా బూస్ట్! టాలీవుడ్‌లో ఇటీవల విడుదలైన సినిమాల్లో ప్రత్యేక కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం బైకర్. శర్వానంద్ హీరోగా నటించిన ఈ రేసింగ్ బ్యాక్‌డ్రాప్ ఎమోషనల్ డ్రామా మంచి స్పందనను సొంతం చేసుకుంది. దర్శకుడు అభిలాష్ కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ సినిమాపై తాజాగా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ స్పందించడం హాట్ టాపిక్‌గా మారింది. 'బైకర్' గురించి చాలా మంచి విషయాలు వింటున్నానని, ఇలాంటి అరుదైన కాన్సెప్ట్‌తో సినిమా తీసినందుకు యూవీ క్రియేషన్స్‌కు హ్యాట్సాఫ్ అంటూ చరణ్ ప్రశంసలు కురిపించారు. ఇక ఈ సినిమాలో శర్వానంద్, డా. రాజశేఖర్ నటనకు మంచి స్పందన వస్తుండటం ఆనందంగా ఉందని చరణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా తండ్రి--కొడుకు భావోద్వేగాలను హైలైట్ చేస్తూ వచ్చిన సన్నివేశాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు అభిలాష్ కృష్ణ ఇలాంటి యూనిక్ కాన్సెప్ట్‌ను ఎంచుకుని తెరకెక్కించడం గొప్ప విషయమని రామ్ చరణ్ అభినందించారు. ప్రస్తుతం కమర్షియల్ ఫార్ములా సినిమాల మధ్య ఇలాంటి కొత్త ప్రయత్నాలు రావడం ఇండస్ట్రీకి మంచి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రామ్ చరణ్ వంటి స్టార్ హీరో నుంచి వచ్చిన ఈ ప్రశంసలు 'బైకర్' సినిమాకు మరింత హైప్ తీసుకువచ్చాయి. ఇప్పటికే పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో రన్ అవుతున్న ఈ చిత్రం, ఇప్పుడు మరింత ప్రేక్షకులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. బైకర్ పై రామ్ చరణ్ చేసిన కామెంట్స్ సినిమా యూనిట్‌కు పెద్ద బూస్ట్‌గా మారాయి. శర్వానంద్ కెరీర్‌లో మరో సక్సెస్‌గా ఈ చిత్రం నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మూవీ ఏప్రిల్ 30న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కి మంచి టాక్ వచ్చింది. పెద్ది కూడా బాక్సాఫీస్‌ని షేక్ చేయనుందని అంటున్నారు.

# 'రామాయణ్' VFX పై ట్రోలింగ్..





## • చిత్ర బృందానికి మద్దతుగా నిలిచిన హృతిక్!

ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక దృశ్యకావ్యం రామాయణ్ (Ramayana). రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, ఇటీవల విడుదలైన ఈ చిత్ర గ్లింప్స్‌లోని విజువల్ ఎఫెక్ట్స్ (ఎఖీశ) పై సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. కొందరు హాలీవుడ్ రేంజ్‌లో ఉందంటూ ప్రశంసిస్తుంటే, మరికొందరు మాత్రం కార్టూన్ నెట్‌వర్క్ గ్రాఫిక్స్‌లా ఉన్నాయంటూ పెదవి విరుస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఈ వ్యవహారంపై స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో హృతిక్ మాట్లాడుతూ.. రామాయణ కథను వెండితెరపై ఆవిష్కరించడం అంత సులువైన విషయం కాదని, దానికి ఎంతో కష్టం మరియు భారీ సాంకేతికత అవసరమని పేర్కొన్నారు. "ఒక చిన్న టీజర్ లేదా ట్రైలర్ చూసి సినిమాలోని గ్రాఫిక్స్ బాగోలేవని ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం సరికాదు. కేవలం రెండు నిమిషాల విజువల్స్‌తో రెండున్నర గంటల సినిమాను జడ్జ్ చేయలేం. వెండితెరపై ఆ అద్భుతాన్ని చూసే వరకు అందరూ కాస్త ఓపిక పట్టాలి. పూర్తి సినిమా చూసిన తర్వాతే మీ అభిప్రాయాన్ని చెప్పండి అంటూ ప్రేక్షకులను హృతిక్ కోరాడు. దర్శకుడు నితేష్ తివారీపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఆయన భారతీయ పురాణాలను అత్యద్భుతంగా చూపిస్తారని హృతిక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హృతిక్ చేసిన ఈ వ్యాఖ్యలు బాలీవుడ్‌తో పాటు సౌత్ ఇండస్ట్రీలోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# 'రాకాస' బాక్సాఫీస్ దూకుడు..

రెండు రోజుల్లోనే 10 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్!

ఇటీవల విడుదలైన రాకాస చిత్రం రిలీజ్‌కు ముందే యూత్ ఆడియన్స్‌లో భారీ అంచనాలను క్రియేట్ చేసుకుంది. ఆ క్రేజ్‌కు తగ్గట్టుగానే సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ నమోదు చేస్తూ ట్రేడ్ వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'రాకాస' మొదటి రోజున ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.6 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ చిత్రం యూత్ ఆడియన్స్‌లో మంచి హైప్ సృష్టించడంతో మొదటి రోజు నుంచే థియేటర్లలో మంచి ఆక్యుపెన్సీ కనిపించింది. షేర్ పరంగా చూస్తే, ఫస్ట్ డే వరల్డ్‌వైడ్‌గా రూ.2.51 కోట్ల షేర్ నమోదైంది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచే రూ.1.76 కోట్ల షేర్ రావడం విశేషం. కర్ణాటక మరియు రెస్ట్ ఆఫ్ ఇండియా నుంచి రూ.15 లక్షలు, ఓవర్సీస్ మార్కెట్ నుంచి రూ.60 లక్షల షేర్ వచ్చినట్లు ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. రెండవ రోజు కూడా 'రాకాస' తన బాక్సాఫీస్ రన్‌ను స్టెడీగా కొనసాగించింది. ప్రపంచవ్యాప్తంగా రెండో రోజు ఈ చిత్రం రూ.10.30 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్‌ను దాటింది. కర్ణాటక: రూ.20 లక్షలు, ఓవర్సీస్: రూ.50 లక్షలు మొత్తం మీద రెండో రోజు వరల్డ్‌వైడ్‌గా రూ.2.30 కోట్ల షేర్ వసూళ్లు నమోదయ్యాయి. రెండు రోజులకు కలిపి మొత్తం రూ.4.80 కోట్ల షేర్ వచ్చినట్లు ట్రేడ్ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ప్రత్యేకంగా ఓవర్సీస్ మార్కెట్‌లో 'రాకాస' మంచి పర్ఫార్మెన్స్ కనబరుస్తోంది. ఇప్పటికే కోటి రూపాయల షేర్ మార్క్‌ను దాటిన ఈ చిత్రం, ఫైనల్‌గా రూ.2 కోట్లలోపే క్లోజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనా. సోషల్ మీడియాలో ఈ సినిమా కలెక్షన్స్‌ను ఉస్తాద్ భగత్ సింగ్ తో పోలుస్తూ చర్చలు జరుగుతున్నాయి. అయితే ఆ చిత్రంతో పోలిస్తే 'రాకాస' ఆ స్థాయిని చేరడం కష్టమని ట్రేడ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మూడవ రోజు కూడా ఈ చిత్రం డీసెంట్ హోల్డ్‌ను కొనసాగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. బుక్‌మైషో ట్రెండ్స్ ప్రకారం ప్రతి గంటకు 3 వేలకుపైగా టికెట్లు అమ్ముడవుతున్నాయి. అయితే ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించాలంటే రాబోయే రోజుల్లో కూడా ఇదే స్థాయి కలెక్షన్స్ కొనసాగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా వీకెండ్ తర్వాత కలెక్షన్స్ ఎలా ఉంటాయన్నదే కీలకం కానుంది. రాకాస చిత్రం యూత్ ఆడియన్స్ సపోర్ట్‌తో బాక్సాఫీస్ వద్ద మంచి రన్ కొనసాగిస్తోంది. మొదటి రెండు రోజుల్లోనే పాజిటివ్ ట్రెండ్ చూపించిన ఈ సినిమా, వచ్చే రోజుల్లో ఎలాంటి



కలెక్షన్స్ సాధిస్తుందో చూడాలి.

# నేలకోట కొండ ప్రాంతంలో పులి సంచారం

## గత నాలుగు రోజులుగా ఆందోళనలో ప్రజలు




పోలవరం,ఏప్రిల 6 : పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని నేలకోట కొండ ప్రాంతంలో పెద్దపులి సంచారం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. గత నాలుగు రోజులుగా ఈ ప్రాంతంలో పులి సంచరిస్తుండటంతో అటవీ ప్రాంత ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు. మరోవైపు అటవీ అధికారులు పులిని పట్టుకునేందుకు అన్నివిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. నేలకోట కొండపై సంచరిస్తున్న పులి అకస్మాత్తుగా స్థానికుల కంటపడింది. సాధారణంగా మనుషులు కనిపిస్తే దాడి చేసే పులి, ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించింది. ఎదురుగా మనుషులు ఉన్నప్పటికీ, వారిపై దాడి చేయకుండా నెమ్మదిగా వెనక్కి వెళ్లిపోయింది. ఈ విషయం స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు రంగంలోకి దిగారు. పులి అడుగుజాడలను బట్టి దాని కదలికలను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులకు పలు కీలక సూచనలు చేశారు. అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉండేవారు, పొలాల పనులకు వెళ్లేవారు గుంపులుగా వెళ్లాలని సూచించారు. చీకటి పడ్డాక ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, పశువుల కాపరులు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పులి ఎక్కడైనా కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరే వేళ ఊహించని ట్విస్ట్..!!

నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొంటుందని జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ కు రాజీనామా చేయటంతో పాటుగా కొత్త పార్టీలో చేరిక పైన తన మద్దతు దారులతో జీవన్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తనకు బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఆఫర్ల గురించి వివరించారు. ఇదే సమయంలో కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ చేసారు. భవిష్యత్ లో బీఆర్ఎస్ కే ప్రజలు పట్టం కట్టే అవకాశం ఉందని మెజార్టీ అభిప్రాయంగా వెల్లడైంది కాగా, ఇదే సమయంలో తనకు బీఆర్ఎస్ లో చేరితో తగిన గుర్తింపు ఇస్తామంటూ ఇచ్చిన హామీ పైన జీవన్ రెడ్డి ముఖ్యులతో చర్చించారు. దీంతో, అందరూ అంగీకరించటంతో మద్దతు దారులతో కలిసి ఈ నెల 13న గులాబీ కండువా కప్పుకోవాలని జీవన్ రెడ్డి నిర్ణయించారు. కాగా.. జగిత్యాలలో నే సభ ఏర్పాటు చేస్తే.. అందులో తాను బీఆర్ఎస్ లో చేరేందుకు సిద్దంగా ఉన్నానని జీవన్ తాజాగా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. 40 ఏళ్ల సీనియార్టీ ఉండటంతో.. ఆ విధంగా తనకు గౌరవం దక్కాలని కోరుకుంటున్నారు. దీంతో.. కేసీఆర్ పార్టీ ప్లీనరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించి.. అదే సభలో జీవన్ రెడ్డిని తమ పార్టీలో చేర్చుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. కాగా.. జీవన్ రెడ్డితో పాటుగా జిల్లాలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ లో చేరుతారని చెబుతున్నారు. ఇటు కాంగ్రెస్ నేతలు జీవన్ రెడ్డితో పాటుగా ముఖ్యులు ఎవరూ పార్టీ వీడకుండా మంత్రాంగం చేస్తున్నారు. దీంతో, జీవన్ రెడ్డి చేరిన సభ ద్వారా ఉంటుందా.. కేసీఆర్ సమక్షంలో ముందుగా చేరి.. తరువాత సభ ఏర్పాటు చేస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

# 9మంది పోలీసులకు మరణశిక్ష..!






## కోర్టు సంచలన తీర్పు..!

తమిళనాడులో ఆరేళ్ల క్రితం జరిగిన ఓ అరుదైన కస్టడీ హత్యల కేసులో మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ ఇవాళ (ఝుఒబతీఝఆ ఎశీబతీ)సంచలన తీర్పు ఇచ్చింది. తండ్రీ కొడుకుల్ని కస్టడీలో హించించి చంపేసిన కేసుపై దర్యాప్తు జరిపిన మధురై కోర్టు.. ఇవాళ 9 మంది పోలీసు అధికారులకు మరణశిక్షలు విధిస్తూ అరుదైన తీర్పును వెలువరించింది. ఈ కేసును అత్యంత క్రూరమైన, అధికార దుర్వినియోగానికి పరాకాష్ట, అరుదైన నేరాల్లోకెల్లా అరుదైనదిగా కోర్టు అభివర్ణించింది. కరోనా లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించి తమ మొబైల్ యాక్సెసరీస్ దుకాణాన్ని తెరిచి ఉంచారనే ఆరోపణలపై జయరాజ్ , అతని కుమారుడు బెన్నిక్స్‌లను 2020 జూన్ 19న పోలీసులు అరెస్టు చేశారు. సాతన్‌కుళం పోలీస్ స్టేషన్ లోపల వారిని నిరంతరంగా హింసించారని, ఈ క్రమంలో బలమైన దెబ్బలు, తీవ్ర రక్తస్రావంతో సహా అనేక తీవ్రమైన గాయాలపాలయ్యారని దర్యాప్తు అధికారులు తర్వాత నిర్ధారించారు. ఆరేళ్ల పాటు సాగిన విచారణ అనంతరం తీర్పు వెలువరిస్తూ, మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి జి.ముత్తుకుమారన్, వ్యాపారి పి.జయరాజ్ (59), అతని కుమా రుడు జె.బెన్నిక్స్ (31) మరణాల కేసులో నిందితులైన తొమ్మిది మందిని హత్య, సంబంధిత నేరాలపై (ఞ్ఫ్టుఅఎబశ్రీఖఎ జబరశీసఋశ్రీ వీబతీసవతీం) దోషులుగా నిర్ధారించారు. కస్టడీలో చిత్రహింసలు ముందుగా ప్లాన్ చేసుకుని, రాత్రంతా కొనసాగించారన్న సీబీఐ వాదనను కోర్టు ఆమోదించింది. అందువల్ల వీరికి గరిష్ట శిక్ష విధించడం సముచితమని పేర్కొంది. శిక్షపడిన వారిలో ఇన్‌స్పెక్టర్ ఎస్ శ్రీధర్, సబ్-ఇన్‌స్పెక్టర్లు పి రఘు గణేష్, కె బాలకృష్ణన్, హెడ్ కానిస్టేబుళ్లు ఎస్ మురుగన్, ఎ సమదురై, కానిస్టేబుళ్లు ఎం ముత్తురాజ్, ఎస్ చెల్లదురై, ఎక్స్ థామస్ ఫ్రాన్సిస్, ఎస్ వేలుముత్తు ఉన్నారు. పదవ నిందితుడైన స్పెషల్ సబ్-ఇన్‌స్పెక్టర్ పాల్దురై విచారణ సమయంలో కరోనాతో చనిపోయారు.

# గల్లంతైన పైలట్‌ను రక్షించాం..



## • అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

ఇరాన్-ఏప్రిల్ 05 : ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఇటీవల అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమానం 'ఖీ-15జు స్ట్రైక్ ఈగల్' కూలిపోయింది. ఈ ఘటనలో గల్లంతైన రెండో పైలట్‌ను తాజా గా అమెరికా దళాలు గుర్తించి రక్షించాయి. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దేశ చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్‌ను తమ సైన్యం విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. ప్రస్తుతం ఆ పైలట్ అమెరికా బలగాల ఆధీనంలోనే సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వతాల్లో అతడిని గుర్తించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఓ వైపు శత్రువులు అతడి కోసం వేట సాగిస్తుంటే మరోవైపు అతడి కమాండర్ ఇన్ చీఫ్, యుద్ధ కార్యదర్శి, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్, ఇతర అమెరికా యోధులు అతడి లొకేషన్‌ను 24 గంటలూ గమనిస్తూనే ఉన్నారని వెల్లడించారు. పైలట్‌ను తీసుకురావడానికి తాను డజన్ల కొద్దీ విమానాలను పంపానని, తమ రక్షణ చర్యలకు ఆటంకం కలగకూడదనే ఈ విషయాన్ని బహిర్గతం చేయలేదని పేర్కొన్నారు. శత్రు భూభాగంలోకి వెళ్లి ఎయిర్‌మెన్ రక్షించడం అమెరికా చరిత్రలో ఇదే మొదటిసారని ట్రంప్ పేర్కొన్నారు. ఏ అమెరికన్ యోధుడిని ఎప్పటికీ ఒంటరిగా వదిలిపెట్టమని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇరాన్ గగనతలంపై తాము తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించామనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు.